సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 26 మే 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 213
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ చతుర్దశి ఉ.11.19, భరణి ఉ.7.38 వర్జ్యం సా.6.49 నుంచి 8.19 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం సా.12.21 నుంచి 1.12 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.43 వరకు

## ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశమంతా

# ఏకమైంది

● ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావన ● మన ధైర్యం, దేశభక్తితో నిండిన నవభారతానికి నిదర్శనం ● నక్సలిజం నిర్మూలనలో గర్వించే విజయం సాధించాం ● నక్సల్స్ ఎక్కువగా ఉన్న దంతేవాడలోనూ విద్యా వికాసం జరుగుతోంది ● ఇప్పుడు జన్మించిన పిల్లలకు సిందూర్ అని పేరు పెట్టుకుంటున్నారు ● విశాఖలో మరోమారు మన యోగా గురించి ప్రపంచానికి చాటి చెపుదాం ● 122వ మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



6లో

ఆపరేషన్ సిందూర్ సమయంలో మన దళాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేశాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆదివారం మన్కీ బాత్ 122వ కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి మోదీ మన్కీ బాత్లో ప్రసంగించారు. ఉగ్రవాదనికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో ఆపరేషన్ సిందూర్ కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## ఏపీ ప్రతిపాదనలతో కేంద్రం

# ఆశ్చర్యం

● ప్రతీ అవకాశం డెవలప్‌మెంట్ కోసమే ● చర్చనీయాంశమైన బాబు సంకల్పబలం



2లో

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదనలు మామూలు రేంజ్ లో ఉండటం లేదు. అవకాశం వచ్చిన ప్రతీసారీ కేంద్రానికి అనేక వినతి పత్రాలు ఇస్తున్నారు. వాటిలో పోలవరం, అమరావతిలతోపాటు అంతకుమించి ప్రతిపాదనలు, వినతలు ఉంటున్నాయి. ఇచ్చిన వినతి పత్రాలన్నింటికీ కేంద్రం ఆమోదించక పోవచ్చు. అయితే బాబు సంకల్ప బలం ఏపీ ప్రజలకు సంతోషాన్ని కలిగిస్తుంటే, ఇతర రాష్ట్రాల రాజకీయ నాయకులకు కలవరం కలిగిస్తున్నాయి. కేంద్రంలో తనకున్న పలుకుబడితో తమ రాష్ట్రంలోని పరిశ్రమలు, ప్రాజెక్టులకు ఎటువంటి ముప్పు తీసుకువస్తారో అనే ఆందోళన వారిలో లేకపోలేదు.

## ఉక్రెయిన్ నగరాలపై.. 367 డ్రోన్లు, క్షిపణులతో రష్యా దాడి

● వందలాది మంది సైనికులు, పౌరులను విడిచిపెట్టిన రష్యా ● ఉక్రెయిన్‌పై భీకర దాడులకు తెగబడింది

6లో

ఉక్రెయిన్-రష్యాల మధ్య ఓవైపు యుద్ధ ఖైదీల మార్పిడి జరుగుతున్నప్పటికీ ఇరుదేశాల మధ్య దాడులు మాత్రం ఆగడం లేదు. ఆదివారం వందలాది మంది సైనికులు, పౌరులను విడిచిపెట్టిన రష్యా.. ఉక్రెయిన్పై భీకర దాడులకు తెగబడింది. దాదాపు 367 డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేయగా.. వీటిల్లో 12 మంది మృతిచెందారు.

## తెలుగు రాష్ట్రాల్లో 3 రోజులు భారీ వర్షాలు



వివరాలు లోపలి పేజీల్లో

● అల్పపీడనం, రుతుపవనాల ఎంట్రీ ● ఏపీలో ఇక కుండపోత ● తెలంగాణలో పలు జిల్లాలో వర్షాలు పడే అవకాశం ● అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పుష్కర స్నానం

# ఎంతో అదృష్టం

● సరస్వతి పుష్కరాలకు రావడం ఆనందంగా ఉంది ● వైభవోపేతంగా నిర్వహిస్తున్న పుష్కర ఏర్పాట్లు భేష్ ● రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ● పోలీసు గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్ ● కుటుంబ సభ్యులతో కలిసి సరస్వతి ఘాట్ వద్ద పుష్కర స్నానం ● ఘన స్వాగతం పలికిన మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, ఎస్పీ ● స్వామివారికి ప్రత్యేక పూజలు ● వేద పండితుల ఆశీర్వచనం



3లో

సరస్వతి పుష్కర స్నానంఎంతో అదృష్టమని పుష్కరాలకు రావడం ఆనందంగా ఉందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. ఆదివారం సరస్వతి ఘాట్ లో పుష్కర స్నానమాచరించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు. ఆలయ దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు

## బాబు సొంతింటి శోభ



వివరాలు లోపలి పేజీల్లో

## రేషన్ కార్డుదారులకు

# బంపర్ ఆఫర్

● వర్షాకాలం ముందే 3 నెలల రేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం ● జూన్ నెల మొదటి వారం నుంచే ప్రారంభం కానున్న రేషన్ పంపిణి



3లో

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం మంచి వార్తను అందిస్తోంది. రానున్న వర్షాకాలంలో ప్రజలు తిండికి, రేషన్ సరుకులకు ఇబ్బందులు పడకుండేందుకు ముందుగానే ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించింది.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన

# పెండింగ్ డీఏ విడుదల?

● ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ సర్కార్ గుడ్ న్యూస్.. ● జూన్ 2 ఆవిర్భావ దినోత్సవాన సీఎం ప్రకటన చేసే అవకాశం ● ఇతర బకాయిలు, రిటైర్‌మెంట్ ప్రయోజనాల చెల్లింపునకు కూడా ప్రణాళిక ● ఉద్యోగుల కోసం కొత్త ఆరోగ్య పథకం ప్రకటనపై చర్చ ● ఉన్నతాధికారుల కమిటీ నివేదిక సీఎంకు త్వరలో సమర్పణ

తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో ఓ శుభవార్త అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులకు మేలు చేకూర్చే కొన్ని కీలక ప్రకటనలు చేయవచ్చని సమాచారం. ఈ ప్రకటనల్లో భాగంగా ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పెండింగ్ కరువు భత్యం (డీఏ)లలో ఒకదానిని విడుదల చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



7లో

## అంతా ఇంతే!




వంకాయలు, టమాటాలు, రెండు మాస్క్ ప్యాకెట్‌లు, ఒక శానిటైజర్ బాటిల్ తీసుకురండి

## భారత్ టార్గెట్‌గా పాక్

# అణ్వాయుధాలు



6లో

● అణ్వాయుధాలను ఆధునీకరిస్తున్న పాకిస్తాన్ ● అందుకు సహకరిస్తున్న చైనా ● అమెరికా ఇంటెల్ రిపోర్టులో కీలక విషయాలు

పాకిస్తాన్ తన అణ్వాయుధాలను ఆధునీకరిస్తోందని అమెరికా ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఆదివారం విడుదల చేసిన నివేదికలో తెలిపింది. తాజా వరల్డ్ థ్రెట్ అసెస్మెంట్ నివేదిక ప్రకారం, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చైనా నుండి సైనిక, ఆర్థిక మద్దతుతో ఆధునీకరిస్తోందని వెల్లడించింది.

## బీసీల వికాసానికి

# స్ఫూర్తి ప్రదాత పూలే



3లో

● సామాజిక, సమానత్వం, మహిళా సాధికారత విద్యా వ్యాప్తికి విశేష కృషి చేసిన వ్యక్తి ● ప్రసాద్ ల్యాబ్‌లో బీసీ ఎమ్మెల్యేలు, బీసీ సంఘం నేతలతో కలసి పూలే చిత్రాన్ని వీక్షించిన మంత్రి పొన్నం

## జూన్ 21న అంతర్జాతీయ

# యోగా దినోత్సవం



2లో

● నెల రోజుల రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలు ● యోగా పట్ల ప్రజల్లో అవగాహణ

## ఆపరేషన్ సిందూర్ భారతీయుల

# ఆత్మవిశ్వాసాన్ని పెంచింది

● ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారికి గట్టి సమాధానం ● సాయుధ దళాలకు, ప్రధాన మంత్రి మోడీకి అభినందనలు ● ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంల భేటీలో తీర్మానం ● సుపరిపాలన లక్ష్యంగా అన్ని రాష్ట్రాలకు సూచనలు ● ఏపీ సర్కారు తరుపున ప్రత్యేక ఆకర్షణగా నిలచిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



2లో

ఆపరేషన్ సిందూర్ సందర్భంగా సైనిక దళాలు చూపిన పరాక్రమాన్ని, ఆ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. దీనిని ప్రతిపాదించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ శిందే ఆపరేషన్ సిందూర్ భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని కొనియాడారు.



# అల్పపీడనం, రుతుపవనాల ఎంట్రీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల్లో కూల్ వాతావరణం నెలకొంది. ఈ సారి ముందస్తుగానే రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లోకి ఎంట్రీ ఇస్తున్నాయి. రానున్న 48 గంటల్లో రాయలసీమ ప్రాంతంలోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అటు బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం కనిపిస్తోంది. దీంతో, రానున్న రెండు రోజుల్లో ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. నైరుతి రుతుపవనాలు ఇప్పటికే కేరళను తాకాయి. మరో రెండు రోజుల్లో రుతుపవనాలు ఆంధ్ర ప్రదేశ్‌తో పాటు తెలంగాణ, గోవా, మహారాష్ట్ర, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాలకు విస్తరించే అవకాశం ఉందని పేర్కొంది. రుతుపవనాలు సాధారణంగా కేరళలోకి జూన్ 1న ప్రవేశి స్తాయని, కానీ ఈసారి 8 రోజుల ముందే ప్రవేశించాయి. రుతుపవనాలతో పాటుగా అరేబియా సముద్రంలో ద్రోణి ప్రభావం.. బంగాళా ఖాతంలో అల్ప పీడనం కారణంగా రానున్న రెండు రోజుల్లో ఏపీలోని సీమ, కోస్తా జిల్లాల్లో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఉత్తర బంగాళాఖాత ప్రాంతంలో ఈ నెల 27న అల్పపీడనము ఏర్పడే అవకాశం ఉంది. దీంతో, భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేస్తోంది. రుతుపవనాలు.. అల్ప పీడనం కారణంగా రానున్న రెండు రోజుల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా ప్రాంతంలో ఉరుము లతో కూడిన మెరువులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకా శం ఉందని వెల్లడించారు. సోమ, మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరు ములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముందని అప్రమత్తం చేసారు.

# ఏపీ ప్రతిపాదనలకు కేంద్రం ఆశ్చర్యం

**• ప్రతీ అవకాశం డెవలప్‌మెంట్ కోసమే • చర్చనీయాంశమైన బాబు సంకల్పబలం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదనలు మామూలు రేంజ్ లో ఉండటం లేదు. అవకాశం వచ్చిన ప్రతీసారీ కేంద్రానికి అనేక వినతి పత్రాలు ఇస్తున్నారు. వాటిలో పోలవరం, అమరావతిలతోపాటు అంతకుమించి ప్రతిపాదనలు, వినతులు ఉంటున్నాయి. ఇచ్చిన వినతి పత్రాలన్నింటికీ కేంద్రం ఆమోదించక పోవచ్చు. అయితే బాబు సంకల్ప బలం ఏపీ ప్రజలకు సంతోషాన్ని కలిగిస్తుంటే, ఇతర రాష్ట్రాల రాజకీయ నాయకులకు కలవరం కలిగిస్తున్నాయి. కేంద్రంలో తనకున్న పలుకుబడితో తమ రాష్ట్రంలోని పరిశ్రమలు, ప్రాజెక్టులకు ఎటువంటి ముప్పు తీసుకువస్తారో అనే ఆందోళన వారిలో లేకపోలేదు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో బాబు కేంద్రంలోని ముఖ్యులను కలుసుకున్నారు. ఆయన ఇచ్చిన పెద్ద పెద్ద ప్రతిపాదనలకు కేంద్ర మంత్రులకు దిమ్మ తిరిగిపోయిందనే అభిప్రాయం వినపడుతోంది. మరీ ముఖ్యంగా ఏపీలో భారత రక్షణ దళానికి సంబంధించిన ప్రతిపాదనలు చర్చనీయాంశం అయ్యాయి. విభజన తరువాత ఏపీలో రక్షణ దళానికి సంబంధించిన ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేయకపోవడాన్ని బాబు ప్రస్తావించారు. అటువంటి వాటిని మాకు కేటాయిస్తే వేలాది ఎకరాలను కేటాయిస్తానని కేంద్ర మంత్రులకు చెప్పి వచ్చారు. వివరాల్లోకి వెళితే.. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ () తయారు చేస్తున్న ఐదవ తరం అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (), లైట్ కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ () ఉత్పత్తిని కర్ణాటక నుండి ఆంధ్రప్రదేశ్‌కు మార్చాలని ప్రతిపాదించారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో చర్చలు జరిపారు. బెంగళూరు విమానాశ్రయం సమీపంలో సౌకర్యం కోసం భూమిని ఇప్పటికే గుర్తించారు. కానీ, ఈ ప్రాజెక్ట్‌ను కర్ణాటక నుండి ఆంధ్రప్రదేశ్‌కు మార్చాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. దీనికోసం 10 వేల ఎకరాల స్థలాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. దానితోపాటు ఆంధ్రప్రదేశ్ అంతటా రక్షణ పారిశ్రామిక కారిడార్‌ను నిర్మిస్తామని కూడా తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో వైమానిక దళ కేంద్రాలు, నౌకాదళ పరికరాల పరీక్ష, డ్రోన్ ఉత్పత్తి కేంద్రాలు కూడా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌ను రక్షణ ఉత్పత్తికి జాతీయ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదనను సమర్పించారు. స్థానిక రక్షణ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని రక్షణ మంత్రికి తెలిపారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడు తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో భారతదేశ మూడవ రక్షణ పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అధునాతన సైనిక పరికరాల ఉత్పత్తికి పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. అలాగే, జగ్గయ్యపేట-దోలకొండ క్లస్టర్‌లోని 6,000 ఎకరాల ప్రాంతాన్ని క్షిపణులు-మందుగుండు సామగ్రి రక్షణ కేంద్రంగా మార్చాలని చంద్రబాబు ప్రతిపాదించారు. శ్రీహరికోట ప్రాంతంలో, ప్రైవేట్ ఉపగ్రహ ఉత్పత్తి, ప్రయోగ సౌకర్యాల కోసం 2,000 ఎకరాల క్లస్టర్‌ను ప్రతిపాదించారు. లేపాక్షి-మడకశిర క్లస్టర్‌లో, సైనిక-పౌర విమానాలు-ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి కేంద్రాలను ప్రతిపాదించారు. విశాఖపట్నం-అనకాపల్లిలో నౌకాదళ పరీక్షా కేంద్రాలను, కర్నూలు-ఒర్వకల్లులో సైనిక డ్రోన్లు, రోబోటిక్స్-అధునాతన రక్షణ భాగాల ఉత్పత్తిని ప్రతిపాదించారు. అలాగే, ఐఐటి తిరుపతిలో ్రూ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారని చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ ప్రాజెక్టులకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే ఏపీ పారిశ్రామికంగా మరింత ప్రగతితో దూసుకుపోతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

# మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి అడుగులు

**• ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ • ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసినందుకు ప్రధానికి అభినందనలు • నిజమైన హీరో మోడీ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సంకీర్ణ కూటమి ఏర్పాటు చేసిన ఎన్డీఏ ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరయ్యారు. ఢిల్లీలోని హోటల్ అశోకలో ఈ భేటీ ఏర్పాటైంది. బీజేపీ, ఎన్డీఏ సంకీర్ణ కూటమి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు దీనికి హాజరయ్యారు. దీనికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు కేంద్రమంత్రులు ఇందులో పాల్గొన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీ కావడం వల్ల ఏపీ నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్.. దీనికి హాజరయ్యారు. భారత్ 4.18 ట్రిలియన్ల స్థూల జాతీయోత్పత్తితో ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించడం పట్ల వాళ్లంతా హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి తమ అభినందనలు తెలియజేశారు. ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ సారథ్యంలో దేశం ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని ప్రశంసించారు. మోదీ దార్శనికతకు ఇది అద్దం పట్టిందని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో ఎన్డీఏ కేంద్రంలో అధికారంలో వచ్చిన 2014 నుండి దేశం పురోగతి సాధిస్తూనే వస్తోందని, ప్రగతిశీల పాలనకు ఇది నిలువెత్తు నిదర్శనమని వ్యాఖ్యానించారు. దశాబ్ద కాలంలో ఎన్డీఏ సుపరిపాలన కింద భారత్ వృద్ధి నిరంతరాయంగా కొనసాగుతూ వస్తోందని ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు గుర్తు చేశారు. సరికొత్త ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, డిజిటల్ లావాదేవీల వంటి ఎన్నో ఘన విజయాలను భారత్ అందుకుందని పేర్కొన్నారు. కేవలం ఆర్థిక విజయం కాదని, అంతకు మించినదని వ్యాఖ్యానించారు. ఆధునిక భారత్ సాధిస్తోన్న పురోగమనానికి, ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తోందని అన్నారు. ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి, వికసిత్ భారత్ - 2047 వైపు నడిపించడానికి ప్రధాన అడుగు పడిందని చెప్పారు. ఈ సమావేశం భోజన విరామ సమయంలో ప్రధాని మోదీని కలిశారు పవన్ కల్యాణ్. ఆయనతో కలిసి భోజనం చేశారు. మోదీ, పవన్ కల్యాణ్, శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీలిక వర్గ నాయకులు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ ఒకే టేబుల్ పై భోజనం చేశారు. ఈ ఫొటోను తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ లో పోస్ట్ చేశారు పవన్ కల్యాణ్. భారత ట్రూ హీరోతో కలిసి భోజనం చేశానని చెప్పారు. మోదీని నిజమైన హీరోగా అభివర్ణించారు.

# పర్చూరు- ఇంకొల్లు రోడ్డుకు మహర్దశ

**• ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక శ్రద్ధ • భారీగా నిధులు కేటాయించిన కూటమి ప్రభుత్వం • రూ 23.88 కోట్లు విడుదల చేసిన కూటమి సర్కార్ • వైకాపా నేతలు దుర్బుద్ధితో నాలుగేళ్లుగా ప్రజలకు నరకప్రాయం • వైకాపా పాలనలో చేతులెత్తేసిన గుత్తేదారుడు • గత వైకాపా నేతల తీరుతో నిలిచిన రోడ్డు నిర్మాణం • వైకాపా నేత తీరును ఎండగట్టిన ఆ పార్టీ ప్రజా ప్రతినిధి • రోడ్డు దుస్థితిని పలుమార్లు ఆర్ అండ్ బి మంత్రి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఏలూరి • శరవేగంగా పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే ఏలూరి ఆదేశం • ఆర్ అండ్ బి మంత్రికి ఎమ్మెల్యే ఏలూరి ధన్యవాదాలు • 28న రోడ్డు పనులకు శంకుస్థాపన ముహూర్తం ఖరారు**



పర్చూరు- ఇంకొల్లు పాత మద్రాస్ రోడ్డుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధతో ఎట్టకేలకు మోక్షం కలిగింది. గత వైసిపి పాలనలో రోడ్డు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఇప్పటివరకు ప్రజలు తీవ్ర నరకయాతన అనుభవించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈ సమస్యను ప్రభుత్వానికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేశారు. ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి మేరకు కూటమి సర్కారు రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కూటమి సర్కారు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్డు నిర్మాణానికి 23.88 కోట్లు మంజూరు చేసింది. ప్రభుత్వం పర్చూరు ఇంకొల్లు కిలోమీటర్ 0/375 నుంచి 19/680 వరకు రోడ్డు విస్తరణ , పటిష్టంగా బలోపేతం చేయాలని ఆదేశించింది. నిధులు విడుదల చేస్తూ యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చూపిన చొరవ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**వైకాపా నేత తీరు... అర్ధాంతరంగా ఆగిన పనులు...**

వైసిపి ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. అప్పటి వైకాపా నేత అక్రమ వ్యవహారంతోనే పనులు ఆగాయంటూ ఆ పార్టీకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి బహిరంగంగా గళం ఎత్తడమే సాక్షిభూతంగా నిలుస్తుంది. ఏకంగా ఆ ప్రజా ప్రతినిధి సొంత పార్టీ నేతపైనే పలువురు అధికారులకు పార్టీ నేతలకు ఫిర్యాదు చేయడం గమనార్హం. గత వైకాపా పాలన ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా రహదారులన్నీ అస్తవ్యస్తంగా మారాయి. రోడ్డు లేక జనజీవనం స్తంభించిన దాఖలాలు ఉన్నాయి. ఇదే పరిస్థితి పర్చూరు ఇంకొల్లు ప్రధాన రహదారి మద్రాస్ రోడ్డు నెలకొన్నది. వైకాపా నేతల దుర్బుద్ధితో రోడ్డు నిర్మాణం పనులు అర్థంతరంగా నిలిచిపోయాయి. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారి వైకాపా నేత తీరుతో వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఐదేళ్లపాటు కొనసాగింది. వైకాపా అస్తవ్యస్త పాలనకు దుస్థితి పట్టేలా ఈ రోడ్డే నిదర్శనంగా నిలవడం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత బహిర్గతమైనది. వైసీపీ నేతలు తమ తప్పును కప్పివుచ్చుకునేందుకు విశ్వప్రయత్నాలు చేశారు.

**ఫలించిన ఎమ్మెల్యే ఏలూరి కృషి....**

పర్చూరు ఇంకొల్లు ఓల్డ్ మద్రాస్ రోడ్డు పెండింగ్ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రహదారి దుస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు వాహనదారుల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సాధించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు పరిస్థితిని ప్రభుత్వానికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి వివరించారు. రోడ్డు పనులు ప్రారంభించేలా పలుమార్లు మంత్రిని కలిసి సమస్య తీవ్రతను మంత్రి దృష్టికి వివరించారు. రోడ్డు స్థితిగతులపై ఫోటోలు వీడియోలను సైతం మంత్రికి అందజేశారు. స్పందించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రూ 23.88 కోట్లు విడుదల చేయించారు. దీంతో గత ఐదేళ్లు తీవ్ర నరకయాతన అనుభవించిన ప్రజల కష్టాలు తీరనున్నాయి.

**28న రోడ్డు పనులకు శంకుస్థాపన...**

ఇంకొల్లు పర్చూరు రహదారి నిర్మాణానికి ఈనెల 28న శంకుస్థాపన చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశించారు. సరైన రహదారి లేక ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఏలూరి అధికారులు ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నిర్మాణం శరవేగంగా చేపట్టాలని సూచించారు. తన విజ్ఞప్తి మేరకు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన ప్రభుత్వానికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం

**• నెల రోజుల రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలు • యోగా పట్ల ప్రజల్లో అవగాహన**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగాంధ్ర 2025' అనే పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల పాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య వైద్య శాఖ ప్రకటించింది. మే 21 నుండి జూన్ 21 వరకు ఒక నెల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో యోగా ప్రదర్శనలు, పోటీలు,శిక్షణా కార్యక్రమాలు జరుగుతాయని వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణ బాబు ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రసిద్ధ పర్యాటక కేంద్రాలు మరియు చారిత్రక ప్రాంతాల్లో ప్రత్యేక యోగా ప్రదర్శనలు నిర్వహించి, యోగాభ్యాసం పట్ల ప్రజలలో అవగాహన పెంచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామ స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యోగా గురువులు, యోగా శిక్షకులు, వాలంటీర్లు,యోగా అభ్యాసకులు,సాధారణ ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో నమోదు చేసుకుని పాల్గొనవచ్చు.రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో థీమ్ ఆధారిత యోగా ప్రదర్శనలు,పోటీలు, సామూహిక యోగాభ్యాసం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. మొదటి వారంలో (మే 21-27) అనంతపురం జిల్లాలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం తాడిపత్రిలో, కర్నూల్‌లోని హరిత రాక్ గార్డెన్ ఓర్వకల్‌లో, విజయవాడలోని గాంధీ కొండపై,ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో యోగా ప్రదర్శనలు జరుగుతాయి.అలాగే అనకాపల్లి,చిత్తూరు, కోనసీమ,శ్రీకాకుళం,పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ప్రసిద్ధ క్షేత్రాల్లో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈవారంలో యోగా సంఘాలు,యోగాభ్యాసకుల కోసం ప్రత్యేక థీమ్ ఆధారిత కార్యక్రమాలు గుంటూరు జిల్లాలో,జైళ్లలో యోగా ప్రోగ్రామ్‌లు తూర్పు గోదావరి జిల్లాలో నిర్వహిస్తారు. రెండవ వారంలో (మే 28 - జూన్ 3) గుంటూరు జిల్లాలోని ఉండవల్లి గుహలు, నెల్లూరులోని స్వర్ణల చెరువు, సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి,తిరుపతిలోని ఎస్.వి. జూపార్క్, విశాఖపట్నంలోని తోట్లకొండ వంటి ప్రాంతాల్లో యోగా ప్రదర్శనలు జరుగుతాయి. అంగన్‌వాడీ,ఆరోగ్య కార్యకర్తలు,రైతులు,వైద్య అధికారులు,పోలీసు,మాజీ సైనికులు,రక్షణ శాఖ సిబ్బంది, కుటుంబ యోగా, ఆటో మరియు లారీ సంఘాలు, మత్స్యకారుల కోసం ప్రత్యేక థీమ్ ఆధారిత కార్యక్రమాలు వివిధ జిల్లాల్లో నిర్వహిస్తారు. మూడవ వారంలో (జూన్ 4-9) అరకులోని గిరిజన మ్యూజియం,కడపలోని సిద్ధవటం కోట,కాకినాడ జిల్లా లోని సామర్లకోట దేవాలయం, విజయనగరంలోని చింతపల్లి బీచ్,అనంతపురంలోని శిల్పారామం వంటి ప్రాంతాల్లో యోగా ప్రదర్శనలు జరుగుతాయి.గిరిజన సమాజం,ఆషా మరియు కార్యకర్తలు,స్థానిక సంఘాలు మరియు లు, ఉపాధ్యాయులు,వృద్ధులు, సాంస్కృతిక కళాకారులు మరియు యువజన సంఘాల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నాలుగవ వారంలో (జూన్ 10-15) గుంటూరు జిల్లా మంగళగిరి ఈకో పార్క్, కర్నూలులోని కొండారెడ్డి బురుజు,తిరుపతిలోని కాళహస్తి,విశాఖపట్నంలోని విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ వంటి ప్రాంతాల్లో యోగా ప్రదర్శనలు జరుగుతాయి.ఉపాధిహామీ కూలీలు,బ్యాంకర్లు,సహకార సంఘాలు,వ్యాపార సమాజం, దుకాణదారులు,వీధి వ్యాపారులు,పారిశ్రామిక కార్మికులు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, వైకల్యులు,ప్రముఖుల కోసం ప్రత్యేక థీమ్ ఆధారిత కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఐదవ వారంలో (జూన్ 16-21) కోనసీమలోని ఓడపల్లి దేవాలయం, గుంటూరులోని మానస సరోవర పార్క్,అరకులోని మారేడుమిల్లి,తిరుపతి జిల్లా శ్రీహరికోట,నంద్యాల లోని అహోబిలం దేవాలయం, కాకినాడలోని బీచ్ వంటి ప్రాంతాల్లో యోగా ప్రదర్శనలు జరుగుతాయి.గ్రామ మరియు వార్డు సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ విద్యార్థులు, క్రీడాకారులు మరియు యువజన సంఘాలు,స్వయం సహాయక బృంద మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున బాపట్లలోని సూర్యలంక బీచ్ మరియు రామాపురం బీచ్‌లలో కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే అనంతపురం జిల్లాలోని లేపాక్షి దేవాలయంలో కూడా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారు. ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా అన్ని వయస్సుల వారికి యోగా పోటీలు,సామూహిక యోగాభ్యాసం,మిశ్రమ వయస్సుల గ్రూప్ యోగా వంటి కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో భాగంగా 2,600 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా 1,25,000 మంది గ్రామ మరియు పట్టణ స్థాయి శిక్షకులను తయారు చేస్తారు. ఈ శిక్షకుల ద్వారా రాష్ట్రంలో 70 లక్షల మంది ప్రజలకు యోగా శిక్షణ అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది.గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ దశల్లో ఈ యోగా పోటీలు జరుగనున్నాయి.

యోగా పోటీల్లో మూడు వయోవర్గాలు వారు పాల్గొనవచ్చు. జూనియర్ వర్గంలో 10 నుండి 18 సంవత్సరాల వరకు, యంగ్ వర్గంలో 19 నుండి 35 సంవత్సరాల వరకు, సీనియర్ వర్గంలో 35 సంవత్సరాలకు మించిన వారు పాల్గొనవచ్చు. సోలో యోగాలో ఆసనాలు, సూర్యనమస్కారాలు, ప్రాణాయామం,ధ్యానం వంటి విభాగాలు ఉంటాయి.గ్రూప్ యోగా,యోగా పాట, చిత్రలేఖనం,యోగా నాటకం మరియు నాట్యం,క్విజ్, పోస్టర్,నినాదం,వ్యాసం,షార్ట్ ఫిల్మ్,ఫోటోగ్రఫీ,ముగ్గుల పోటీలు కూడా నిర్వహిస్తారు. ఈ పోటీలు ఉదయం 7:30 నుండి సాయంత్రం 6:00 వరకు జరుగుతాయి.రాష్ట్ర స్థాయి పోటీలు ఉదయం 9:00 నుండి సాయంత్రం 6:00 వరకు జరుగుతాయి.

ఈ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇంటింటికీ ప్రచార కార్యక్రమం,మే 27న పెద్ద స్థాయిలో ర్యాలీ, కరపత్రాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెలుగు మరియు ఆంగ్ల వార్తాపత్రికలు,టెలివిజన్ చానెల్స్‌లో ఈ కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని వివిధ ప్రచార మాధ్యమాల ప్రతినిధులను ప్రభుత్వం కోరుతోంది.యోగా గురువులు,యోగా శిక్షకులు, వాలంటీర్లు,యోగా అభ్యాసకులు,సాధారణ ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొని యోగాంధ్ర 2025 ప్రచారాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది.

## బాబు సొంతింటి శోభ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కుప్పంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సొంతింటి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సతీమణి తన సంతోషాన్ని సోషల్ మీడియాను వేదికగా చేసుకుని వ్యక్తం చేశారు. ఆమె మాటల్లోనే కుప్పంలో సొంతింటి గృహప్రవేశ కార్యక్రమం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది. 36 ఏళ్లుగా మా కుటుంబానికి అండగా ఉంటూ...మమ్మల్ని ముందుకు నడిపిస్తూ మాకు ఆత్మబంధువులైన కుప్పం ప్రజల ఆశీస్సుల నడుమ గృహప్రవేశం జరిగింది. కల్మషం లేని మంచి మనుషుల మధ్య...మా కుటుంబ సభ్యులుగా భావించే ప్రజల ఆశీర్వాదంతో జరిగిన కార్యక్రమం ఎంతో సంతృప్తినిచ్చింది. సొంతింటి పండుగలా నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజల మధ్య జరిగిన ఈ శుభకార్యం నాకు ఎన్నటికీ గుర్తుండిపోతుంది. కుప్పం నియోజకవర్గ ప్రజల దీవెనలకు, ఆత్మీయతకు, అభిమానానికి, మద్దతుకు శిరస్సు వంచి నమస్కారాలు తెలుపుతున్నాను.

## రాష్ట్రానికి 2 లక్షల పీఎం కుసుమ్ కనెక్షన్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పీఎం కుసుమ్ పథకం కింద రాష్ట్రానికి అదనంగా 2లక్షల కనెక్షన్లు ఇస్తామని కేంద్ర పునరుద్పాదక విద్యుత్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి హామీ ఇచ్చారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు శనివారం ఆయనతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న లక్ష కనెక్షన్లకు అదనంగా మరో 2లక్షల మేర ఫీడర్ వారీ సౌర విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వడానికి కేంద్ర మంత్రి సంసిద్ధత వ్యక్తం చేశారు. వాస్తవానికి పీఎం కుసుమ్ కింద రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల కనెక్షన్లను ఇవ్వాలని కేంద్రాన్ని కోరింది. అయితే తక్షణమే 2లక్షలు ఇస్తామని కేంద్రం పేర్కొంది. కాగా, రాష్ట్రంలో మూడు సోలార్ పార్కులు ఏర్పాటు చేసేందుకు అనుమతిని ఇవ్వాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది. రాయలసీమలో సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్కేంద్రాలు, బ్యాటరీ స్టోరేజీ సౌర విద్యుత్తు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ కారిడార్ గ్రిడ్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని సీఎం కోరారు. దీనిపైనా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

## మాచర్ల జంట హత్యలు

### పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై కేసు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాచర్ల నియోజకవర్గంలో శనివారం నాడు జంట హత్యలు జరిగాయి. వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నేతలు వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావులను దారుణంగా హత్యచేశారు. బైక్‌పై వెళ్తున్న ఇద్దరిని కారుతో ప్రత్యర్థులు ఢీకొట్టారు. కిందపడిన ఇద్దరిని గొడ్డళ్లతో నరికి ప్రత్యర్థులు చంపేశారు. వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ నేత తోట చంద్రయ్యను వైసీపీ నేతలు నరికి చంపేసిన విషయం తెలిసిందే. తాజాగా అదే గుండ్లపాడుకు చెందిన ఇద్దరు టీడీపీ నేతలను దారుణంగా హత్య చేశారు. గుండ్లపాడు టీడీపీ నేతల జంట హత్యల ఘటనలో ఏడుగురిపై ఏపీ పోలీసులు కేసు నమోదు చేశారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై కేసు నమోదు చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అతని సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిపై 302 సెక్షన్ కింద కేసు పెట్టారు. ఏ 1 జవిశెట్టి శ్రీను, ఏ 2 తోట వెంకట్రామయ్య, ఏ 3 తోట గురువయ్య, ఏ 4 డి. నాగరాజు, ఏ 5 తోట వెంకటేశ్వర్లు, ఏ 6 పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ 7 పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలపై పోలీసులు కేసు నమోదు చేశారు. పల్నాడులో టీడీపీ కార్యకర్తలు వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావుల దారుణ హత్య ఘటన తీవ్రంగా కలచివేసిందని తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. వేటకొడవళ్లతో పాశవికంగా పిన్నెల్లి సన్నిహితులు టీడీపీ నేతలను హత్య చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీసెంట్ రోడ్డు, రైల్వేస్టేషన్లలో తనిఖీలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బెజవాడను శనివారం బాంబు బెదిరింపు కాల్ కలవర పెట్టింది. అలాగే ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌లో బాంబు పెట్టిన ట్లు ఫేక్ కాల్ రావడంతో విశాఖ రైల్వేస్టేషన్‌లోనూ కలకలం రేగింది. చివరికి ఎక్కడా ఎలాంటి బాంబు ఆనవాళ్లు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. శనివారం ఉదయం విజయవాడ బీసెంట్ రోడ్డు, రైల్వేస్టేషన్‌లలో బాంబులు అమర్చినట్టు ఓ ఆగంతకుడు పోలీసు కంట్రోల్ రూముకే ఫోన్ చేశాడు. హిందీలో మాట్లాడిన ఆగంతకుడు.. ముందుగా బీసెంట్ రోడ్డు పేరు చెప్పాడు. తర్వాత స్టేషన్.. అని మాత్రమే చెప్పి ఫోన్ కట్ చేశాడు. అప్రమత్తమైన కంట్రోల్ రూం సిబ్బంది ఉన్నతాధికారులకు తెలియజేశారు. వా రు స్థానిక పోలీసులతోపాటు సిటీ సెక్యూరిటీ వింగ్, ఏఆర్, బాంబు డిటెక్టివ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపారు. ఆగంతకుడు స్టేషన్.. అని చెప్పడంతో పోలీసులు రైల్వేస్టేషన్‌లో సోదాలు నిర్వహించారు. అణువణువూ జల్లెడ పట్టారు. రాఘవయ్య పార్కు నుంచి ఏలూరు రోడ్డు వర కు ఉన్న బీసెంట్ రోడ్డు మొత్తాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎక్కడా బాంబు ఛాయలు గానీ, దాని మూలాలు గానీ కనిపించలేదు.

**విశాఖ స్టేషన్‌లో తనిఖీలు..**

ముంబై నుంచి విశాఖపట్నం వస్తున్న రైలు(18520)లో బాంబు ఉందని బెదిరింపు కాల్ రావడంతో శనివారం విశాఖ రైల్వే స్టేషన్లో కలకలం రేగింది. ఆ రైలులో బాంబు ఉందని రైల్వే అధికారులకు అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ రావడం తో జీఆర్‌పీ, టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులు అప్రమత్తమై తనిఖీలు చేయగా ఏమీ లేదని తేలింది.

## నిర్దిష్ట సమయాల్లో ప్రోటోకాల్ దర్శనాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కనకదుర్గమ్మ వారి దర్శనానికి వచ్చే వివిఐపి లందరూ నిర్దేశించిన సమయంలోనే ప్రోటోకాల్ దర్శనానికి రావాలని దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి, డిప్యూటీ కలెక్టర్ శీనా నాయక్ సూచించారు. సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వీఐపీల్ కోసం ప్రత్యేక టైమ్ స్లాట్ల లను కేటాయించినట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 11.45 నుంచి మధ్యాహ్నం 12.15 మధ్య శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో అమ్మవారికి మహా నైవేద్య సమర్పణ నిమిత్తం అంతకు ముందు ఆనవాయతీ ప్రకారం ఆలయ శుద్ధి కార్యక్రమం ఉన్నందున ప్రతిరోజూ ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు వి.ఐ.పి. దర్శనాలు నిలువుదల చేస్తున్నట్లు తెలిపారు. దేవస్థానంలో అభివృద్ధి పనులు జరుగుతున్నందున పార్కింగ్ సమస్య ఎదురవటం, నైవేద్య సమయంలో దర్శన విరామం వలన పసిపిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు కొద్ది సమయం వేచి ఉండ వలసివస్తున్నందున ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు కాకుండా అంతకు ముందు, ఆ తరువాత సమయాలలో దర్శనానికి షెడ్యూల్ నిర్ణయించుకోవాలని సూచించారు. ఈ సమయంలో రద్దీ ఎక్కువగా ఉండుటవలన భక్తులు ఇబ్బంది పడకుండా, సకాలంలో శ్రీఅమ్మవారి దర్శనం త్వరితగతిన చేయించి సంతృప్తిగా వెళ్ళేందుకు గానూ ప్రతిరోజూ ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు వి.ఐ.పి. దర్శనాలు నిలువుదలకు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతీరోజు ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 వరకు ఎప్పటి లాగనే 4 క్యూలైన్లద్వారా శ్రీఅమ్మవారి దర్శనం పరిపూర్ణంగా చేసుకొనవచ్చున్నారు. నైవేద్య విరామము, రద్దీ సమయలు ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు వీలైనంత వరకు దర్శనానికి షెడ్యూల్ నిర్ణయించుకోవద్దని, వి.ఐ.పి.దర్శన అభ్యర్థనలను పరిగణలోకి తీసుకోమని స్పష్టం చేశారు. సాధారణ భక్తుల సౌకర్యార్థం ప్రతి ఒక్కరు దేవస్థానం అధికారులకు సహకరించాలని ఈఓ శీనా నాయక్ విజ్ఞప్తి చేశారు.



# కవిత డిప్రెషన్‌లో ఉంది : జగ్గారెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖలో పార్టీలో కోవర్టులు ఉన్నారని ఆమె చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. అయితే, కవిత లేఖపై తాజాగా, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పందించారు. కవిత డిప్రెషన్‌లో లేఖలు విడుదల చేసిందన్నారు. కవిత లేఖలతో కాంగ్రెస్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదన్న జగ్గారెడ్డి.. కవిత చర్యలు బీజేపీ ప్రాధాన్యాన్ని పెంచుతున్నాయన్నారు. బీఆర్ఎస్‌ను చంపడం, బతికించుకోవడం వాళ్ళ వ్యక్తిగతమని, కవిత లేఖ వల్ల బీఆర్ఎస్ ఓటు బ్యాంకు డిస్టర్బ్ అయిందని చెప్పుకొచ్చారు. కవిత వల్ల ఆ పార్టీ క్యాడర్ లీడర్స్ బీజేపీకి వెళ్ళే ఛాన్స్ ఉందన్నారు. కవిత తండ్రి చాటు బిడ్డగా లీడర్ అయిందని, కవిత డైరెక్ట్ లీడర్ కాదు... రాజకీయంగా బలవంతురాలు కాదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంలో, పార్టీలో లేఖ కలకలం రేగిందన్నారు. ఏ రాజకీయ పార్టీలోనైనా అంతర్గత అంశాలు ఉంటాయన్నా జగ్గారెడ్డి.. కేసీఆర్ దేవుడు అంటూనే ఆయన్ని జీవ సమాధి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన కోణంలోనే కేసీఆర్‌కు ప్రజలు పట్టం కట్టారని, తర్వాత.. అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.ఏ చరిత్ర చూసుకున్నా కొడుకే వారసుడన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కన్ఫ్యూజ్ చేసి బీజేపీ బలం పెంచుతున్నారని కామెంట్స్ చేశారు. కవిత రాష్ట్ర రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపించదని, కేసీఆర్ కూతురు కాబట్టే కవిత ఎపిసోడ్‌పై మీడియాకి ఆసక్తి అని స్పష్టం చేశారు. కవిత లేఖలు బీజేపీకే లాభమని వివరించారు.

# పుష్కర స్నానం...ఎంతో అదృష్టం

**● సరస్వతి పుష్కరాలకు రావడం ఆనందంగా ఉంది ● వైభవోపేతంగా నిర్వహిస్తున్నపుష్కర ఏర్పాట్లు భేష్ ● రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ● పోలీసు గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్ ● కుటుంబ సభ్యులతో కలిసి సరస్వతి ఘాట్ వద్ద పుష్కర స్నానం ● ఘన స్వాగతం పలికిన మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, ఎస్పీ ● స్వామివారికి ప్రత్యేక పూజలు ● వేద పండితుల ఆశీర్వచనం**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 25 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కర స్నానంఎంతో అదృష్టమని పుష్కరాలకు రావడం ఆనందంగా ఉందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. ఆదివారం సరస్వతి ఘాట్ లో పుష్కర స్నానమాచరించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు.



ఆలయ దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు

త్రివేణి సంగమంలో ఆదివారం పుష్కర స్నానాన్ని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు సరస్వతి ఘాట్ లో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సరస్వతి ఏక శిలా విగ్రహాన్ని దర్శించుకున్నారు. హైదరాబాద్ నుండి ఉదయం 11.02 గంటలకు హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకున్న గవర్నర్ దంపతులకు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పుష్కర స్నానానంతరం గవర్నర్ దంపతులు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న గవర్నర్ దంపతులకు దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు స్వాగతం పలికారు. ఆలయ పూజారులు పరివట్టం, పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు గవర్నర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు గవర్నర్ దంపతులకు ఆశీర్వచనం అందించి, శ్వేత వస్త్రం, లడ్డు ప్రసాదం, చక్కెర పొంగలి అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు.ఈ సందర్భంగా.రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పుష్కర ఏర్పాట్లను గవర్నర్ పరిశీలించి అధికారులను అభినందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు ప్రశంసనీయమని



కొనియాడారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ గత 11 రోజుల నుండి పుష్కరాలు వైభవంగా జరుగుతున్నాయని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు పుష్కర స్నానాలు ఆచరించాలని ఈ సందర్భంగా గవర్నర్ సూచించారు.

## రేషన్ కార్డుదారులకు బంపర్ ఆఫర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం మంచి వార్తను అందిస్తోంది. రానున్న వర్షాకాలంలో ప్రజలు తిండికి, రేషన్ సరుకులకు ఇబ్బందులు పడకుండేందుకు ముందుగానే పెద్దసెరిగా ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించింది. వర్షాకాలంలో సాధారణంగా భారీ వర్షాలు, వరదలు, రవాణా అంతరాయం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జూన్, జులై, ఆగస్ట్ నెలలకు అవసరమయ్యే రేషన్ సరుకులను ముందుగానే ఒకేసారి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం చేసిన ప్రణాళిక ప్రకారం, ఈ మూడు నెలల రేషన్ సరుకుల పంపిణీ మే నెల చివరిలో లేదా జూన్ నెల మొదటి వారం నుంచే ప్రారంభం కానుంది. ఈ చర్యల ద్వారా ప్రజలకు రేషన్ కోసం వర్షాల మధ్య తిరగాల్సిన అవసరం లేకుండా ఉంటుంది. దీనికి అవసరమైన ఏర్పాట్లను పౌర సరఫరా శాఖ ఇప్పటికే ప్రారంభించింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 89.96 లక్షల రేషన్ కార్డులు ఉండగా, వీటి ద్వారా దాదాపు 2.81 కోట్ల మందికి సబ్సిడీ రేటుతో రేషన్ సరుకులు అందుతున్నాయి. కాగా, 2024 జనవరి 26 తర్వాత ప్రభుత్వం కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులను జారీ చేయడంతో లబ్ధిదారుల సంఖ్య 3.11 కోట్లకు చేరింది. ఈ భారీ సంఖ్యలోని లబ్ధిదారులకు బియ్యం, పప్పు, నూనె తదితర రేషన్ సరుకులను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో ధాన్యం సేకరణ చేపట్టింది. ఇప్పటివరకు దాదాపు 24 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించి, మిల్లింగ్ ప్రక్రియ ద్వారా 15-16 లక్షల టన్నుల బియ్యాన్ని సిద్ధం చేశారు. ఇది రాబోయే మూడు నెలల అవసరాలకు సరిపడేలా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయడం, రవాణా వాహనాల ద్వారా సరుకుల సరఫరా నిర్వహణ, బియ్యం నిల్వల నిర్వహణ, మరియు గ్రామ/పట్టణ స్థాయిలో పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తిచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఉన్న 365 రేషన్ షాపుల ద్వారా ఈ పంపిణీ జరగనుంది. రేషన్ పంపిణీలో పారదర్శకత కోసం ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధృవీకరణను తప్పనిసరి చేశారు. అలాగే నకిలీ రేషన్ కార్డులను గుర్తించి రద్దు చేయడానికి స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టే పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇది రేషన్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కీలకంగా ఉంటుంది. ఈ సందర్భంగా ప్రభుత్వం కొత్తగా అర్హులైన కుటుంబాలకు కూడా రేషన్ కార్డుల పంపిణీకి అవకాశం కల్పిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.5 లక్షలు మరియు పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షలు మించని కుటుంబాలు రేషన్ కార్డు కోసం అర్హులు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాలకు వలస వచ్చిన పేద కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

## మానవత్వం చాటుకున్న మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సరస్వతీ పుష్కరాల్లో పాల్గొనేందుకు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క బయలుదేరారు. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని చెన్నపురం గ్రామంలో రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే తన వాహనాన్ని ఆపి తన సిబ్బందిని అప్రమత్తమం చేసిన మంత్రి సీతక్క. ఈ సందర్భంగా అంబులెన్స్ లో బాధితులను ఆస్పత్రికి పంపించారు. ఆటో, బైక్ డికొన్న ఘటనలో పలువురు గాయాల పాలు కాగ, చిన్నారులు షాక్ కు గురయ్యారు. వారిని ఓదార్చడంతో పాటు, దైర్యం చెప్పి ఆసుపత్రికి తరలించారు మంత్రి సీతక్క. దీంతో మంత్రి సీతక్క మానవ సేవయే మాధవ సేవ అన్న నానుడిని ఆచరించి చూపారనీ అక్కడి ప్రజలు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణలో 4 రోజులు భారీ వర్షాలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: గత నాలుగైదు రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమవుతున్నారు. వరి ధాన్యం తడిసి ముద్దైపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మరో నాలుగు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 26న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళ, బుధవారాల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలో.మీ. వేగంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# బీసీల వికాసానికి స్ఫూర్తి ప్రధాత పూలే



**● సామాజిక, సమానత్వం, మహిళా సాధికారత విద్యా వ్యాప్తికి విశేష కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి ● సమాజంలో విద్యకు దూరంగా ఉండకుండా ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలి ● దేశానికి రోల్ మోడల్‌గా కులగణన చేసిన తెలంగాణ ప్రభుత్వం ● ప్రసాద్ ల్యాబ్‌లో బీసీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, బీసీ సంఘం నేతలతో కలసి పూలే చిత్రాన్ని వీక్షించిన మంత్రి పొన్నం**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః సామాజిక సంస్కరణలు, సమానత్వం, విద్య వ్యాప్తికి ఎనలేని కృషి చేసిన మహోన్నతమైన ఆదర్శమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో మహాత్మా జ్యోతి రావు పూలే సినిమా ను బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, బీసీ సంఘాల నేతలతో కలిసి మంత్రి సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాజిక మార్పు, సంస్కరణలు, సమానత్వం కోసం మహిళా సాధికారత పై జ్యోతిరావు పూలే,సావిత్రి భాయ్ పూలే ల అమూల్యమైన సేవలను మంత్రి ఈ సందర్భంగా కొనియాడారు. కంచె ఐలయ్య సూచనల మేరకు ప్రభుత్వం పూలే సినిమాను తెలుగులో డబ్బింగ్ చేయటం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాబోయే తరానికి విద్యను అందించడానికి ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలకు వారి శక్తిమేరకు చదివించాలని విద్యార్థులే రేపటిదేశ భవిష్యత్తుకు పునాదులని, సమాజంలో అందరూ విద్యకు దగ్గర అవుతారని అన్నారు. మహిళలను స్వేచ్ఛగా అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని మంత్రి ఈ సందర్భంగా వివరించారు. భారత దేశంలో మొట్టమొదటిసారిగా వెనుకబడిన బలహీన వర్గాలకు సంబంధించి కాకాసాహెబు కాలేల్కర్ ఒక ప్రతిపాదనను సిద్ధం చేశాని అలాగే బీసి మండల కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశంలో వీరు బీసీ ల వికాసం కోసం పని చేశారని, వీరికి స్ఫూర్తి జ్యోతిరావు పూలేనని పేర్కొన్నారు. అదేవిధంగా వీరందరి కృషిని కొనసాగిస్తూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం దేశంలో మొదటిసారి కుల గణన చేపట్టడం జరిగిందని ఇదంతా మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా వివరించారు. పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్లు వచ్చినప్పుడు ఎస్సీ ఎస్టీ లకు కూడా కల్పించాలన్నప్పుడు ఆ అంశం పెండింగ్ లో పడిందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,సినిమా ప్రముఖులను కలిసి ఈ సినిమా డబ్బింగ్ తీసి టాక్స్ మినహాయింపు చేసేలా చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా కుల గణన చేసుకున్నామని అలాగే బీసీ లకు చట్టంలో రిజర్వేషన్లు పెంచుకున్నామని తెలిపారు. సినిమా లో చూపించిన సారాంశాన్ని ప్రతి బలహీన వర్గాల బిడ్డ సమాజంలో ఎవరు విద్యకు దూరంగా ఉండకుండా చూడాలని సూచించారు. మహిళా అభ్యున్నతి మహిళా సాధికారత ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. సినిమా వీక్షించిన వారిలో ప్రభుత్వ సహలదారు కేశవ రావు, సామాజిక వేత్త కంచ ఐలయ్య, ఎంపీలు సురేష్ షెట్కర్, అనిల్ కుమార్ యాదవ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,బీసీ ఎమ్మెల్యేలు కాలేరు వెంకట్,ముఠా గోపాల్,శ్రీహరి ముదిరాజ్ , శంకరయ్య, ప్రకాష్ గౌడ్ , కార్పొరేషన్ చైర్లన్ లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు ,మార్కెట్ కమిటీ చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు.

## టీజీ ఈ సెట్ ఫలితాలు విడుదల



తెలంగాణ బ్యూరోప్రతినిధిః టీజీ ఈ సెట్ ఫలితాలు విడుదల అయ్యాయి ఈ ఏడాది కూడా ఉన్న సీట్ల కన్నా తక్కువ మంది అభ్యర్థులు అర్హత సాధించారు ఇంజినీరింగ్ కాలేజీల్లో 25 వేల సీట్లు ఉంటే 18 వేల మంది కూడా అర్హత సాధించలేదు అర్హత సాధించిన వారందరికీ సీట్లు వస్తాయని అధికారులు అంటున్నారు త్వరలోనే కౌన్సెలింగ్ ఉంటుందని చెబుతున్నారు.. ఈ సెట్ ఫలితాలను ఈ రోజు ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్ణా రెడ్డి, ఓయూ వీసీ కుమార్ రిలీజ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పాలిటెక్నిక్, బీఎస్సీ గణితం విద్యార్థులు లేటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్, బీఫార్మసీ కోర్సుల్లో చేరేందుకు మే 12న పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షను మొత్తం 18,998 మంది పరీక్షలు రాశారు. ఇందులో మొత్తం 96.22% మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు

## మిస్ ఇంగ్లండ్ మిల్లా ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్త్రీని శక్తిగా పూజించే తెలంగాణ గడ్డపై ఇలాంటి ఘటనలకు చోటు లేదన్న ఆయన, యావత్ తెలంగాణ సమాజం తరుపున మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగికి క్షమాపణలు చెబుతున్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసిన కేటీఆర్. సామాజిక మాధ్యమం ఎక్స్ లోనూ ఈ ఘటనపై స్పందించారు. తనను వేధించారని మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలను గౌరవించి, ఆరాధించే గొప్ప సంస్కృతి కలిగిన తెలంగాణ గడ్డపై మిల్లా మాగీ ఎదుర్కొన్న అనుభవం తనను ఎంతో బాధించిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఆడపిల్ల తండ్రిగా, ఏ మహిళకు ఇలాంటి దురదృష్టకర పరిస్థితి రాకూడదన్నారు. యావత్ తెలంగాణ సమాజం తరువున మిల్లా మాగీకి హృదయ పూర్వకంగా క్షమాపణ చెబుతున్నట్టు తెలిపారు. ఆమెకు జరిగిన ఘటన తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించదన్న కేటీఆర్, అది తెలంగాణ ప్రజల విలువలకు వ్యతిరేకమన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడాన్ని సంప్రదాయంగా భావించే తెలంగాణకు, రాణి రుద్రమ, చిట్యాల ఐలమ్మలే నిత్య స్ఫూర్తి ప్రదాతలు అని కేటీఆర్ చెప్పారు. మిస్ వరల్డ్ వంటి అంతర్జాతీయ వేదికలపై జరిగే వేధింపులను ఎదిరించి నిలబడాలంటే అసాధారణ ధైర్యం ఉండాలన్న కేటీఆర్, మిల్లా మాగీ చూపిన తెగువ అభినందనీయమన్నారు. ఈ భయంకర అనుభవం నుండి ఆమె త్వరలోనే కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. మిల్లా మాగి చేసిన ఆరోపణలపై విచారణ జరపకుండా తెలంగాణ ప్రభుత్వం ఆమెనే దోషిగా నిలబెట్టాలనుకుంటుందని కేటీఆర్ ఆరోపించారు.

## హజ్ యాత్రకు ఏర్పాట్లు పూర్తి

**● జీవితంలో అందరికీ ఈ అవకాశం రాదు ● ఆ అల్లా దయ వలన మీకు ఈ అవకాశం వచ్చింది ● మీ హజ్ యాత్ర సజావుగా సాగుతుందని నేను ఆశిస్తున్నా ● మంత్రి పొన్నం ప్రభాకర్**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః జీవితంలో అందరికీ అవకాశం రాదని, ఆ అల్లాహ్ దయ వల్ల మీకు అవకాశం వచ్చిందని, మీ యాత్ర సజావుగా సాగుతుందని ఆశిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం నాంపల్లి లోని హజ్ హౌజ్ వద్ద హజ్ యాత్రికుల బస్సులను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి పొన్నం. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. హజ్ యాత్ర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. హజ్ యాత్ర వెళ్ళి తెలంగాణ ప్రజల కోసం ప్రార్థన చేయమని కోరుతున్నాను. మన రాష్ట్రం బాగుండాలి అందరం సుఖ సంతోషంగా ఉండాలని ఆ అల్లాహ్ ను ప్రార్థిస్తున్నాను. ఈ రోజు 40 రోజుల కోసం హజ్ యాత్ర కు వెళ్తున్నా మీ అందరికీ నా యొక్క హార్థిక శుభాకాంక్షలు . ఈ రోజు ఈ రాష్ట్ర మంత్రి గా నన్ను హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూ పాషా ఆహ్వానించడం జరిగింది. జీవితం లో అందరికీ ఈ అవకాశం రాదు. ఆ అల్లాహ్ దయ వలన మీకు ఈ అవకాశం వచ్చినది. హజ్ యాత్ర కి ముందు మీ ఆలోచన విధానం ఎలా ఉన్నా హజ్ యాత్ర ముగించుకొని వచ్చి మీ బంధువులతో, మీ ఇరుగు పొరుగు వారితో బాగుండాలని మరియు సమాజ సేవ చేయాలని నేను కోరుతున్నా అని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

## తెరపైకి ఓయూ భూవివాదం

**● హెచ్‌సీయూ భూముల ఇష్యూ సద్దుమనగక ముందే మరో వివాదం ● ప్రొఫెసర్ క్వార్టర్స్‌ను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారని ఆరోపణ ● అప్పగించిన విషయాన్ని ఒప్పుకున్న యూనివర్సిటీ వీసీ ● విద్యార్థి సంఘాల ఆగ్రహం**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) భూ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల వివాదం ఇంకా పరిష్కారం కాకముందే.. ఓయూ భూవివాదం తెరపైకి వచ్చింది. ఓయూ ప్రొఫెసర్ క్వార్టర్స్ ను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రైవేట్ వ్యక్తులకు క్వార్టర్స్ ఇవ్వడంపై విద్యార్థి సంఘాలు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ విషయం నిజమేనని ఓయూ వీసీ (వైస్ చాన్సలర్) స్వయంగా అంగీకరించారు. అయితే, గతంలో ఇన్‌ఛార్జి వీసీగా ఉన్న వ్యక్తి ఈ క్వార్టర్స్‌ను అప్పగించారని ప్రస్తుతం ఉన్న వీసీ వెల్లడించారు. మినిట్స్ బుక్‌లో ఈ విషయాన్ని తనూ చూసినట్లు పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు మాత్రం ఇది నిబంధనలకు విరుద్ధమని అంటున్నాయి. రూల్ ప్రకారం ఓయూ క్వార్టర్స్ ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకూడదని స్పష్టం చేస్తున్నాయి. అదనంగా, ఓయూ ప్రొఫెసర్లు ఈ క్వార్టర్స్ లో నివాసముంటే నెలకు రూ.40,000 కట్ చేస్తారని చెప్తుతున్నారు. దాన్ని ప్రైవేట్ వ్యక్తులకు కేవలం రూ.1,000కి ఇవ్వడమేంటని వారు నిలదీశారు. ఈ అంశంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## మిల్లా మాగీ సంచలన ఆరోపణలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ 2025 పోటీల నేపథ్యంలో సంచలన ఆరోపణలు వెలువడటంతో రాష్ట్ర రాజకీయ వర్గాలు గాఢ ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ విషయంలో తమ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సబితా ఇంద్రారెడ్డి ఎక్స్ వేదికగా చేసిన వ్యాఖ్యలలో, తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ ప్రపంచ వ్యాప్తంగా రాష్ట్రం , భారతదేశ ప్రతిష్టను దిగజార్చిందని మండిపడ్డారు. హైదరాబాదులో నిర్వహిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన మిస్ వరల్డ్ పోటీలలో మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ చేసిన సంచలన ఆరోపణలు రాష్ట్ర ప్రతిష్టపై సవాలు విసురుతున్నాయని, ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిందిగా ఆహ్వానించారు. మిల్లా మాగీ చెప్పినట్లుగా, పోటీల నిర్వాహకులు , సంబంధిత సిబ్బంది మితిమీరిన ఒత్తిడులతో మధ్య వయసు ఉన్న పురుషులను ఆనందపర్చాలని బలవంతం చేశారు. ఇలాంటి అసభ్యపు ప్రవర్తనతో బాధపడ్డ ఆమె తీవ్ర అసహనంతో ఈ పోటీల నుంచి తప్పుకుని స్వదేశానికి తిరిగిపోయినట్లు సబితా ఆరోపించారు. ఈ ఘటన ఏవరో వేధించినట్లు ఉన్నది, ఎవరు ఈ వేధింపులకు కారణమై ఉంటారో వివరాలు బయటపడాల్సి ఉన్నాయని, పోటీల నిర్వాహకులు , బాధ్యత వహించే అధికారులు వెంటనే విచారణకు ఆదేశించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా రాష్ట్ర మహిళా కమిషన్ , జాతీయ మహిళా కమిషన్ ఈ అంశంపై జోక్యం తీసుకుని సమగ్ర విచారణ జరపాలని పిలువునిచ్చారు. మిస్ వరల్డ్ పోటీలకు ప్రపంచ దేశాల నుంచి వచ్చిన యువతులతో అసభ్యంగా ప్రవర్తించినవారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పనిసరి అన్నారు. తెలంగాణ, భారతదేశ ప్రతిష్టలను కాపాడడం ప్రభుత్వం ముఖ్య బాధ్యతగా నిలవాలి. సబితా ఇంద్రారెడ్డి చివరగా, ఈ విషయంలో సీఎం సహా సంబంధిత మంత్రులు తక్షణ స్పందన చూపి, తగిన సమాధానాలను ప్రజలకు అందించాలని మద్దతు ప్రకటించారు.

# తెలంగాణాకు ఓ న్యాయం, ఏపీకి మరో న్యాయం

**● కేంద్రం వివక్ష ● కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి ● సాగునీటి ప్రయోజనాలు కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం ● మౌనంగా ఉండి..గురుదక్షిణ చెల్లించుకుంటున్న సీఎం రేవంత్ ● మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేస్తోందని, రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకుండా.. అనుమతులు లేని ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం నిధుల వర్షం కురిపిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపి.. ఏపీ నిర్మిస్తున్న గోదావరి బంకచర్లను ఆపాలన్నారు. లేకుంటే.. ఢిల్లీలో సీడబ్ల్యూసీ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని అన్నారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి.. తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని, ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి.. గోదావరి బంకచర్లను ఆపాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసులు వేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని, సాగునీటి ప్రయోజనాలు కాపాడటంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని.. మౌనంగా ఉండి.. సీఎం రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటున్నారని హరీష్ రావు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తెచ్చుకుంటే.. చంద్రబాబు 2018లో కేంద్ర జలవనరులకు లేఖ రాశారని, డిండి, పాలమూరు రంగారెడ్డికి అనుమతులు ఇవ్వొద్దని చంద్రబాబు లేఖలు రాశారని అన్నారు. కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ అనుమతులు లేకుండా.. ఏపీ ప్రాజెక్టులు కడుతోందన్నారు. ఏ అనుమతి లేకుండా..గోదావరి బంకచర్ల ప్రాజెక్టును ఏపీ నిర్మిస్తోందని, కేంద్రం తన చేతుల్లో ఉందని.. ఏపీ ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘిస్తోందని హరీష్ రావు అన్నారు. తెలంగాణకు నష్టం జరుగుతుంటే.. సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని హరీష్ రావు ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే నీతీ ఆయోగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించలేదని విమర్శించారు. మీటింగ్ కు వెళ్ళనన్న ముఖ్యమంత్రి.. ఆయోగ్ మీటింగ్‌లో అందరి కంటే ముందే కూర్చున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు తెలంగాణ ప్రయోజనాలు పట్టవా అని అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. అన్ని పార్టీ నేతలను కిషన్ రెడ్డి ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్ళాలని హరీష్ రావు అన్నారు. ఏపీకి ఒక నీతి.. తెలంగాణకు మరొక నీతి అన్నట్లు కేంద్ర ప్రభుత్వం వ్యహరిస్తోందని, ప్రాజక్టుల నిర్మాణానికి రూ. లక్ష 60 వేల



కోట్లు ఏపీకి కేంద్రం ఇస్తోందని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరానికి అన్ని అనుమతులు ఇచ్చాక.. ఏపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాసిందని.. మంత్రి ఉత్తమ్.. ఉత్తిత్తి మాటల వలన.. ఈ ఏడాది తెలంగాణ 65 టీఎంసీల నీటిని కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. మళ్ళీ జలదోపిడీ మొదలైందని, గతంలో కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి చేతకాని తనం వలన 200 టీఎంసీల గోదావరి జలాలను ఏపీ తరలించుకుపోతోందని, గోదావరిపై తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం అడ్డుకుంటోందని హరీష్ రావు ఆరోపించారు.

## నేడు ఏజిస్ వోపాక్ టెర్మినల్స్ లిమిటెడ్ ఐపిఓ ప్రారంభం

ఏజిస్ వోపాక్ టెర్మినల్స్ లిమిటెడ్ ఈక్విటీ షేర్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్కు సంబంధించి తన బిడ్ / ఆఫర్ను సోమవారం, మే 26, 2025న ప్రారంభిస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ శుక్రవారం మే 23, 2025న ఉంటుంది. సబ్స్క్రిప్షన్ కోసం బిడ్ / ఆఫర్ సోమవారం, మే 26, 2025న ప్రారంభమవుతుంది మరియు బుధవారం, మే 28, 2025న ముగుస్తుంది. ఆఫర్ ధర బ్యాండ్ ఈక్విటీ షేర్కు ₹ 223 నుండి ₹ 235గా నిర్ణయించబడింది. కనీసం 63 ఈక్విటీ షేర్లకు మరియు ఆ తర్వాత 63 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు. ₹ 28,000 మిలియన్ల వరకు %ళి₹% 2,800 కోట్లు%రి% ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల మొత్తం ఆఫర్ సైజులో ₹ 10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ ఈక్విటీ షేర్లు మాత్రమే ఉంటాయి. ("మొత్తం ఆఫర్ సైజు")కంపెనీ ఈక్విటీ నుండి వచ్చే నికర ఆదాయాన్ని ఈ క్రింది లక్ష్యాల కోసం ఉపయోగించాలని ప్రతిపాదిస్తోంది %-% (1) కంపెనీ పొందిన కొన్ని బకాయి రుణాలలోని అన్ని లేదా కొంత భాగాన్ని తిరిగి చెల్లించడం లేదా ముందస్తుగా చెల్లించడం ₹ 20,159.5 మిలియన్లు %ళి₹% 2,015. 95 కోట్లు%రి%బీ (2) మంగళూరులోని క్రయోజెనిక్ ఎల్పిజి టెర్మినల్ను కాంట్రాక్ట్ సముపార్జనకు మూలధన వ్యయం ₹ 6,713 మిలియన్లు %ళి₹% 671.30 కోట్లు%రి%గా అంచనా వేయబడిందిబీ మరియు మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం కేటాయించారు

ఈక్విటీ షేర్లను మే 20, 2025 తేదీన అహ్మదాబాద్లోని గుజరాత్లోని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వద్ద దాఖలు చేసిన కంపెనీ యొక్క "రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్" ద్వారా అందిస్తున్నారు మరియు బిఎస్ఈ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో జాబితా చేయబడాలని ప్రతిపాదించబడ్డారు.

## పర్యాటక రంగానికి విశిష్ట కేంద్రంగా పశ్చిమ రాజస్థాన్



జైపూర్ ఎ: కాలానుగుణంగా నిలిచే ఎడారి ఆకర్షణ, సజీవ జానపద సంప్రదాయాలు మరియు వారసత్వ ప్రదేశాలతో పశ్చిమ రాజస్థాన్ దేశం మరియు విదేశాల నుండి ప్రయాణికులను ఆకర్షిస్తూనే ఉంది. జైసల్మేర్లోని బంగారు ఇసుక దిబ్బలు మరియు బికనీర్లోని సంక్లిష్టంగా రూపొందించిన హవేలీల నుండి జోధ్పూర్ యొక్క నీలి నగర దృశ్యాలు మరియు బార్మర్ యొక్క వెంటాడే శ్రావ్యత వరకు, ఈ ప్రాంతం భారతదేశంలోని అత్యంత ఆకర్షణీయమైన సాంస్కృతిక గమ్యస్థానాలలో ఒకటిగా నిలుస్తుంది.

పర్యాటక సామర్థ్యం గురించి మాట్లాడుతూ, రాజస్థాన్ పర్యాటక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ దలీప్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ, జోధ్పూర్, జైసల్మేర్, బార్మర్ మరియు బికనీర్ సరిహద్దు జిల్లాలు రాజతన్ యొక్క సాంస్కృతిక మరియు పర్యాటక గుర్తింపుకు కేంద్ర బిందువులు అని అన్నారు. సలావాస్, చోపాస్ని, ఫలోడి (జోధ్పూర్), బర్నావా జాగీర్, పటౌడి, శివ్ (బార్మర్), జరానా, బర్నా, పోఖ్రాన్ (జైసల్మేర్) మరియు బికనీర్లోని గ్రామీణ ప్రాంతాలు ప్రామాణిక గ్రామీణ పర్యాటక ప్రదేశాలుగా ప్రాముఖ్యతను పొందుతున్నాయి. ఈ ప్రదేశాలు రాజస్థాన్ జానపద స్వభావాన్ని కాపాడటమే కాకుండా పర్యాటక ఆర్థిక వ్యవస్థకు కూడా దోహదపడుతున్నాయి అన్నారు.

రాథోడ్ ప్రకారం, రాజస్థాన్ సరిహద్దు జిల్లాలు భద్రత మరియు క్రమాన్ని అందిస్తాయి, ఇవి హై-ప్రొఫైల్ ఈవెంట్లకు అనుకూలంగా ఉంటాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇండో-పాక్ వివాదం తర్వాత వాయిదా పడిన తర్వాత, రాజస్థాన్ రాష్ట్రంలో రాబోయే మూడు ఐపీఎల్ మ్యాచ్లను నిర్వహించే అవకాశం ఇప్పుడు లభించిందని ఆయన హైలైట్ చేశారు. ఈ ప్రాంతాలలో పరిపాలన, స్థానిక పోలీసులు మరియు సాయుధ దళాలు నిఘాను మరింతగా కొనసాగించాయి, ఇది పర్యాటకులు మరియు ఈవెంట్ నిర్వాహకుల విశ్వాసాన్ని పెంచింది.

## నేడు ష్లోస్ బెంగళూరు లిమిటెడ్ ఐపిఓ




ష్లోస్ బెంగళూర్ లిమిటెడ్ ('కంపెనీ' లేదా 'ది లీలా' బ్రాండ్) యొక్క ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) 2025 మే 26న (సోమవారం) ప్రారంభం కానుంది. ఆఫర్లో భాగంగా రూ. 2,500 కోట్ల షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ప్రమోటర్ సెల్లింగ్ షేర్హోల్డర్ అయిన ప్రాజెక్ట్ బ్యాలె బెంగళూరు హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 1,000 కోట్ల వరకు విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనుంది. ఐపీవో కింద జారీ చేసే షేర్లు బీఎస్ఈలో మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ) స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ చేయబడతాయి.

జేఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, బిఆర్ఓఎఫ్ సెక్యూరిటీస్ ఇండియా లిమిటెడ్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, జె.పి. మోర్గాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్, యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ (గతంలో ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్), ఐసీఐసీఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, మోతిలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్ మరియు ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్లు లిమిటెడ్ సంస్థలు ఈ ఆఫర్కు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## డేనోన్ ఇండియా నుంచి డెక్సోగ్రో




ఇండియా: భారతదేశపు దిగ్గజ హెల్త్, న్యూట్రిషన్ కంపెనీల్లో ఒకటైన డేనోన్ ఇండియా, పోషకాలతో నిండిన ఫార్ములేటెడ్ పాల డ్రింక్ డెక్సోగ్రో ను ఆవిష్కరించింది. ఇది 2-6 ఏళ్ల పసిపిల్లల కోసం రూపొందించబడింది. పిల్లల్లో మేధావికాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించే ఐరన్ శోషణను మూడు రెట్లు పెంచేందుకు ఉపయోగపడే పోషకాలు కలిగిన వినూత్న ఐరన్ బయోటిక్స్ ఇందులో ఉన్నాయి.

భారత్లోని ప్రతి ముగ్గురు బాలల్లో ఇద్దరు ఐరన్ లోపం, రక్తహీనతతో బాధపడుతున్నారు. ఈ పౌష్టికాహార లోపాన్ని పరిష్కరించేందుకు, పసిపిల్లల ఎదుగుదలలో కీలకంగా ఉండే ఐరన్ గురించి అవగాహన పెంపొందించేందుకు డేనోన్ కట్టుబడి ఉంది. ఐరన్ లోపం అనేది పిల్లల్లో మేథోవికాస జాప్యానికి, రోగ నిరోధక శక్తి బలహీనపడటానికి, అలసట, శారీరక ఎదుగుదల సరిగ్గా లేకపోవడం, నేర్చుకునే సామర్థ్యాలపై ప్రతికూల ప్రభావం పడటం మొదలైన సమస్యలకు దారి తీస్తుంది. సమస్య తీవ్రమైనదే అయినప్పటికీ ఐరన్ శోషణపరమైన అంశాల గురించి అవగాహన పరిమితంగానే ఉంటోంది. దీంతో కోట్ల మంది పిల్లల ఎదుగుదలకు సమస్యలకు ఎదురయ్యే అవకాశం ఉంటోంది. 2-6 ఏళ్ల పసిబిడ్డలు, బాలల పోషకాహార అవసరాలను తీర్చే విధంగా, డెక్సోగ్రో శాస్త్రీయంగా రూపొందించబడింది.

## బెస్పోక్ డెంటల్ స్మైల్స్ అంతర్జాతీయ విభాగం ఆరంభం



హైదరాబాద్ : దేశంలో దంత సంరక్షణ రంగం లో నూతన ప్రమాణాలను ఏర్పరుస్తూ డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్స్ మే 25, 2025న తమ బెస్పోక్ డెంటల్ స్మైల్స్ ఇంటర్నేషనల్ వింగ్ను హైటెక్ సిటీ వద్ద వైభవంగా ప్రారంభించింది. ఈ అత్యాధునిక దంత వైద్య కేంద్రం, కాస్మెటిక్ మరియు ఇంప్లాంట్ డెంటిస్ట్రీలో నూతన ప్రమాణాలను ఏర్పరచనుంది. ఈ కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజ నరసింహ హాజరు కాగా, గౌరవనీయ పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ మరియు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య తదితర విశిష్ట అతిథులు పాల్గొన్నారు. దక్షిణ భారతదేశంలో దంతవైద్యంలో సుప్రసిద్ధులు డాక్టర్ ఎం. ఎస్. గౌడ్, ఈ కేంద్రానికి 50 సంవత్సరాలకు పైగా అసమానమైన అనుభవాన్ని, ఆవిష్కరణలను తీసుకువస్తున్నారు. 2025 సంవత్సరానికి గానూ అత్యుత్తమ దంతవైద్యుడిగా గుర్తింపు పొందిన, డెంటల్ ఇంప్లాంట్లు, స్మైల్ మేకోవర్లు వంటి వాటిలో సుప్రసిద్ధులైన డాక్టర్ వికాస్ గౌడ్ ఈ కేంద్ర ప్రారంభం సందర్భంగా మాట్లాడుతూ "అత్యున్నత ప్రమాణాలతో కూడిన అధునాతన సాంకేతికత, వ్యక్తిగతీకరించిన చికిత్సా ప్రణాళికలతో దంత వైద్య చికిత్సలో నూతన ప్రమాణాలను నెలకొల్పనున్నాము" అని అన్నారు.

హైదరాబాద్ లో ఉత్తమ ఆర్థోడాంటిస్ట్ అవార్డు పొందిన డాక్టర్ కీర్తి గౌడ్ మాట్లాడుతూ బెస్పోక్ డెంటల్ స్మైల్స్లో, మేము అత్యాధునిక ఆర్థోడాంటిక్ పద్ధతులను ఉపయోగించి చిరునవ్వులను మార్చడానికి ప్రయత్నిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఈటెల రాజేందర్ మాట్లాడుతూ "డాక్టర్ ఎం.ఎస్. గౌడ్ దంతవైద్య రంగంలో ఒక విశిష్ట ముద్ర వేశారు. ఆయన కుమారుడు ఇప్పుడు ప్రపంచ స్థాయి దంత ఆసుపత్రిని ఏర్పాటు చేయటం ద్వారా ఈ వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు" అని అన్నారు. ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ "ప్రపంచ స్థాయి వైద్య సంరక్షణను అందించడంలో యునైటెడ్ స్టేట్స్ తర్వాత రెండవ స్థానంలో హైదరాబాద్ ఉంది. ఈ వృద్ధికి దోహదపడిన వారిలో వికాస్ గౌడ్ ఒకరు. ఈ రంగానికి ఆయన అందిస్తున్న తోడ్పాటు ప్రశంసనీయం" అని అన్నారు.

## హీరో మోటోస్పోర్ట్స్ టీమ్ దక్షిణాఫ్రికా సఫారీ ర్యాలీ 2025



ప్రపంచంలోని అతిపెద్ద మోటార్ సైకిళ్ళు మరియు స్కూటర్ల తయారీదారు హీరో మోటోకార్ప్ మోటార్ స్పోర్ట్స్ జట్టు అయిన హీరో మోటోస్పోర్ట్స్ టీమ్ ర్యాలీ, దక్షిణాఫ్రికా సఫారీ ర్యాలీ 2025లో తన ప్రచారాన్ని విజయవంతంగా పూర్తి చేసింది - ఇది ఎఫ్ఎంఐ వరల్డ్ ర్యాలీ-రైడ్ ఛాంపియన్షిప్ 2025 యొక్క మూడవ రౌండ్.

సవన్నా అంతటా ఐదు కఠినమైన దశల తర్వాత, నాచో కార్నెజో మరియు టోబియాస్ ఎబ్బర్ మొత్తం మీద అద్భుతమైన టాప్-10 ముగింపులను సాధించారు - నాచో 6వ స్థానంలో మరియు టోబియాస్ 9వ స్థానంలో నిలిచారు, బోట్స్వానా సొంత రాస్ బ్రాంచ్ ర్యాలీ లో మొత్తం 11వ స్థానంలో నిలిచింది. ర్యాలీ 2 విభాగంలో, టోబియాస్ హీరో మోటోస్పోర్ట్స్తో కలిసి బలమైన అరంగేట్రం చేసింది, మొత్తం మీద 2వ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ ప్రదర్శనతో, టోబియాస్ ర్యాలీ 2 ఛాంపియన్షిప్ స్టాండింగ్స్లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. స్టేజ్ విజేత కంటే కేవలం రెండు నిమిషాల దూరంలో 3వ స్థానంలో నిలిచింది - నాచో తన నిలకడను కొనసాగించి 7వ స్థానాన్ని దక్కించుకున్నాడు. టోబియాస్ కూడా తన జోరును కొనసాగించాడు, స్టేజ్లో 9వ స్థానంలో నిలిచాడు.

ఇంతలో, ఎబ్బర్ ర్యాలీ 2లో నేటి స్టేజ్ను గెలుచుకున్నాడు, ఈ విభాగంలో జట్టుకు మొట్ట మొదటి స్టేజ్ విజయాన్ని అందించాడు. ఈ సీజన్లో రెండు రేసులు మిగిలి ఉండగా యువ ఆస్ట్రియన్ ప్రతిభ టైటిల్ కోసం బలమైన వాదనను వినిపిస్తోంది. ఈ ర్యాలీలో అతని స్థిరమైన వేగం మరియు ర్యాలీ 2లో నాలుగు పోడియం ఫినిషింగ్లు జట్టుతో అతని పెరుగుతున్న ఆత్మవిశ్వాసం మరియు సినర్జీని ప్రతిబింబిస్తాయి. దక్షిణాఫ్రికా సఫారీ ర్యాలీ సన్ సిటీలో ఐదవ మరియు చివరి దశతో ముగిసింది, ఇందులో 216 కిలోమీటర్లు విస్తరించి ఉంది - ఇందులో 118 కిలోమీటర్ల సమయం కేటాయించిన ప్రత్యేకత ఉంది. చిన్నదే అయినప్పటికీ, వేదిక చాలా సులభం, మృదువైన గట్టి-ప్యాక్డ్ కాటన్ మట్టి, నది క్రాసింగ్లు మరియు వదులుగా ఉన్న కంకర మిశ్రమం ద్వారా పదునైన దృష్టిని కోరుతుంది. "మొత్తం మీద, ఇది చాలా మంచి రేసు - అద్భుతమైన ఈవెంట్ను అందించినందుకు నిర్వాహకులకు అభినందనలు. కొత్త భూభాగం కొత్త సవాలును తెచ్చిపెట్టింది మరియు దక్షిణాఫ్రికా మోటార్స్పోర్ట్స్ కమ్యూనిటీ నుండి చాలా మంచి ఆదరణ పొందింది. మేము రాస్తో కలిసి విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము మరియు స్టేజ్ 1 తర్వాత అతను ఆధిక్యంలో ఉండటం ద్వారా బలమైన ఫామ్ను చూపించాడు. దురదృష్టవశాత్తు, స్టేజ్ 2లో పెద్ద పక్షి ఢీకొనడంతో అతని ఆయిల్ కూలర్ దెబ్బతింది, అతని పోడియం ఆశలు ముగిశాయి

## పోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ 2025 ఆర్థిక ఏడాది ఫలితాలు




హైదరాబాద్ : ఎలక్ట్రానిక్, ఎలక్ట్రోమెకానికల్ మరియు ఇంజనీరింగ్ డిజైన్, తయారీ మరియు సరఫరాల సంస్థ అయిన అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ మార్చి 31, 2025తో ముగి సిన నాల్గవ త్రైమాసికం - పూర్తి సంవ త్సరం కోసం దాని స్వతంత్ర మరియు ఏకీకృత ఫలితాల ను ప్రకటించింది.

అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బద్దం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ: అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్కు 25 ఆర్థిక ఏడాది ఒక మైలురాయి సంవత్సరం - ఇది ఇప్పటివరకు మా బలమైన పనితీరును సూచి స్తుంది. మేము ఆదాయం ₹562.07 కోట్లకు చేరుకోవడంతో గణనీయమైన మైలురాయిని సాధించాము, ఇది సంవత్సరానికి 51.24% బలమైన వృద్ధిని సూచిస్తుంది. ఈబిఐటిడిఏ ₹132 కోట్ల వద్ద ఉంది, ఇది 54% పెరుగుదలను ప్రతిబింబిస్తుంది, 23.50% ఆరోగ్యకరమైన ఈబిఐటిడిఏ మార్జిన్. మా వార్షిక మార్గదర్శకానికి అనుగుణంగా నికర లాభం 81.18% పెరిగింది. మేము కట్టుబడి ఉన్నదాన్ని మేము అందిస్తాము. అని అన్నారు.

స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాలలో మా స్థిరమైన పెట్టుబడులు, ఆత్మనిర్భర్ భారత్ వంటి జాతీయ రక్షణ ప్రాధాన్యతలకు మా అమరికతో కలిసి, భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న రక్షణ పర్యావరణ వ్యవస్థలో విశ్వసనీయ భాగస్వామిగా మా స్థానాన్ని బలోపేతం చేస్తూనే ఉన్నాయి. అని తెలిపారు.

ఐడిఎల్ ఎక్స్ప్లోజివ్స్ లిమిటెడ్ను కొనుగోలు చేయడం అనే ముఖ్యమైన వ్యూహాత్మక మైలురాయిని ప్రకటించడానికి కూడా మేము సంతోషిస్తున్నాము. పూర్తిగా ఇంటిగ్రేటెడ్ టైర్-1 డిఫెన్స్ గా మారడానికి మేము దగ్గరగా వెళుతున్నప్పుడు ఇది అపోలో మైక్రో సిస్టమ్స్కు కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. ఈ కొనుగోలు మా తయారీ సామర్థ్యాలను పెంచడమే కాకుండా భారతదేశ రక్షణ సరఫరా గొలుసులోని కీలకమైన రంగాలలో మా సొల్యూషన్స్ పోర్ట్ఫోలియోను విస్తృతం చేస్తుంది. ఇది గర్వకారణమైన క్షణం మరియు మా శిఖరంపై ఒక ఈక, ఇది మాకు ఎక్కువ ప్రభావం మరియు స్కేల్ కోసం స్థానం కల్పిస్తుంది. అనుకూలమైన ఆపరేటింగ్ లివరేజ్ మరియు ఉత్పత్తి మిశ్రమం కారణంగా 26 మొదటి అర్ధభాగంలో ఆపరేటింగ్ మార్జిన్లు మెరుగుపడతాయని అంచనా వేయబడింది. అయితే, కొనసాగుతున్న మరియు ప్రణాళికాబద్ధమైన మూలధన పెట్టుబడులు 26 ఆర్థిక ఏడాది చివరి భాగంలో మరియు 27 ఆర్థిక ఏడాదిలో మార్జిన్ విస్తరణను మోడరేట్ చేస్తాయని భావిస్తున్నారు.

## అల్లెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ జాతీయ బెంచ్ మార్క్

భారతదేశ పోటీ పరీక్ష ప్రిపరేషన్ ఎకోసిస్టమ్లో పారదర్శకత మరియు జవాబుదారీతనం పెంచే దిశగా ఒక మైలురాయి అడుగులో, అల్లెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ సైన్స్ స్ట్రీమ్లో విద్యార్థుల ఎంపిక డేటా మరియు టాపర్ ఫలితాలను ప్రముఖ ప్రొఫెషనల్ సర్వీసెస్ సంస్థ, ఈవై ఇండియా స్వతంత్రంగా ధృవీకరించిన మొదటి సంస్థగా అవతరించింది. ఒకే విద్యార్థి విజయాన్ని క్లెయిమ్ చేస్తున్న బహుళ సంస్థల గురించి పెరుగుతున్న ఆందోళనల మధ్య, ఇండియాతో అల్లెన్ భాగస్వామ్యం పారదర్శకతకు దాని దీర్ఘకాల నిబద్ధతను బలోపేతం చేస్తుంది. ప్రపంచంలోని అత్యంత విశ్వసనీయ ఆడిట్ సంస్థలలో ఒకదానికి దాని ఫలితాలను సమర్పించడం ద్వారా, అల్లెన్ అస్పష్టతను తొలగించి పరీక్ష ప్రిపరేషన్ ఎకోసిస్టమ్లో విశ్వసనీయతకు కొత్త బెంచ్మార్క్ను సెట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది" అల్లెన్ లో, మేము నమ్మకాన్ని మాటల ద్వారా కాకుండా చర్యల ద్వారా సంపాదించుకుంటామని నమ్ముతాము. 37 సంవత్సరా లకు పైగా, అల్లెన్ విద్యా నైపుణ్యం మరియు నిజమైన ఫలితాలకు పర్యాయపదంగా ఉంది. కానీ నేటి సమాచార ఓవర్లోడ్ యుగంలో, ఈవై ఇండియా ద్వారా మా ఫలితాలను ధృవీకరించడం ద్వారా, పారదర్శకత, సమగ్రత మరియు విద్యార్థులే ముందున్న విలువలకు మా నిబద్ధతను మేము బలోపేతం చేస్తున్నాము, "అని అల్లెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ నితిన్ కుక్రేజా అన్నారు. అల్లెన్ స్థిరంగా ప్రామాణికమైన మరియు అసాధారణమైన ఫలితాలను అందించింది. 2024 నుండి, దాని ఫలితాలను ఈవై ఇండియా ధృవీకరించింది. జెఈఈ మెయిన్ 2025 ఫలితాల్లో, అల్లెన్ నుండి 33 మంది విద్యార్థులు టాప్ 100 ఆల్ ఇండియా ర్యాంక్లలో ర్యాంకులు పొందారు. ఈ విజయాలు సమగ్రత మరియు విద్యార్థుల విజయంతో నడిచే ఫలితాల ఆధారిత సంస్థగా అల్లెన్ వారసత్వాన్ని పునరుద్ఘాటిస్తున్నాయి.

## వి డేటా ఫ్యామిలీ ప్లాన్ ఫ్లెక్సిబిలిటీ



భారతదేశంలోని ప్రముఖ టెలికాం ఆపరేటర్ అయిన వి ఫ్యామిలీ పోస్ట్పెయిడ్ ప్లాన్లలో కొత్త యాడ్-ఆన్ ఫీచర్ను తీసుకువచ్చింది , దీనిలో ప్రతి సభ్యునికి కేవలం రూ.299 అదనపు మొత్తంతో మొత్తం 8 మంది సెకండరీ సభ్యులను మీ ప్రస్తుత ఫ్యామిలీ ప్లాన్కు జోడించవచ్చు. కస్టమర్లు వి యాప్ ద్వారా వారి ప్రస్తుత వి ఫ్యామిలీ ప్లాన్కు కుటుంబ సభ్యులను జోడించడానికి అనుకూలమైన మార్గాన్ని అందిస్తుంది, దీని ద్వారా సభ్యులందరూ అత్యుత్తమ ప్రయోజనాలను ఆస్వాదించవచ్చు. ఈ ప్లాన్ వి యొక్క ప్రస్తుత ఫ్యామిలీ పోస్ట్పెయిడ్ శ్రేణిని సంపూర్ణం చేస్తుంది, ఇందులో డేటా, ఓటిటి, వాయిస్ మరియు ఎస్ఎంఎస్ ప్రయోజనాలు ఇద్దరు నుండి ఐదుగురు సభ్యులకు రూ.701 నుండి ప్రారంభమవుతాయి. రూ.299 యాడ్-ఆన్ ఫీచర్ ప్రవేశపెట్టడంతో, వి కస్టమర్లు ఇప్పుడు తమ ఖాతాకు 8 మంది సెకండరీ సభ్యులను జోడించవచ్చు, ఉన్నత స్థాయి ప్లాన్కు అప్గ్రేడ్ చేయకుండానే ఎక్కువ సౌలభ్యాన్ని పొందుతారు.

## స్టెమ్ పై గ్లోబల్ ఎడ్యుకేషన్ దృష్టి




హైదరాబాద్ : గ్లోబల్ ఎడ్యుకేషన్ తమ ఇనిస్టిట్యూషన్స్ లలో ఒకటైన షిల్లర్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ యొక్క ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్టెమ్ ప్రోగ్రామ్ల పై ప్రత్యేక వివరాలను అందించటానికి హైదరాబాద్లోని తాజ్ కృష్ణ హోటల్లో జరిగిన ప్రతిష్టాత్మక పార్ట నర్స్ ఈవెంట్లో శిష్ట భాగస్వాములు, విద్యా నాయకులను ఈకార్యక్రమం ఏకతాటి పైకి తీసు కురావటంతో పాటుగా ప్రపంచ విద్యలో కీలక పరిణామాలను వెల్లడించింది. గ్లోబల్ ఎడ్యుకేషన్ గ్రూప్ పోర్ట్ఫోలియోలో షిల్లర్ కీలకమైన భాగం కాగా పారిస్, హిడెల్బర్గ్, టంపా మరియు మాడ్రిడ్లలో క్యాంపస్లు ఉన్నాయి.

"మేము ఇప్పటికే 15 దేశాలలో కార్యకలాపాలను నిర్వహిస్తున్నాము. దాదాపు 75,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు మాకు ఉన్నారు. స్టెమ్ సంబంధిత కోర్సులు ముఖ్యమైనవిగా వెలుగొందుతున్నాయి " గ్లోబల్ ఎడ్యుకేషన్ గ్రూప్ సీఈఓ డా. విశ్వజీత్ రాణా అన్నారు."విద్య ద్వారా జీవితాలను మార్చడానికి, ప్రపంచవ్యాప్తంగా అభ్యాసానికి అవకాశాలను అందిస్తూ ప్రాథమిక మార్పు తీసుకురావడానికి మేము కృషి చేస్తున్నాము. పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా మా కోర్సును నిర్వహించడం దీనికి కీలకం" అని అన్నారు అంతర్జాతీయ విద్యార్థుల నియామకాల సీనియర్ డైరెక్టర్ రాజ్ కపూర్, వ్యూహాత్మక ప్రపంచ విస్తరణ, బలమైన భాగస్వామ్యాల ద్వారా విద్యను పునర్నిర్వచించాలనే గ్లోబల్ ఎడ్యుకేషన్ లక్ష్యం వెల్లడించారు. "నాణ్యమైన ఇనిస్టిట్యూషన్స్ గ్లోబల్ ఎడ్యుకేషన్ విజయ గాథకు కేంద్రంగా ఉన్నాయి. విద్య యొక్క భవిష్యత్తుకు సరిహద్దులు లేవు. మీతో పాటు దానిని రూపొందిస్తున్నందుకు మేము గర్విస్తున్నాము." అని అన్నారు.

## హ్యుందాయ్ కస్టమర్ల కోసం 'హ్యుందాయ్ స్పాట్ లైట్' కచేరీని




హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ మే 24వ తేదీ న హ్యుందాయ్ స్పాట్లైట్ కచేరీ తో నగరంలోని సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసింది. కచేరీ సిరీస్ 2025 ఎడిషన్ హైదరాబాద్ను ప్రముఖ భారతీయ సంగీత దిగ్గజాలు కార్తీక్ మరియు నరేష్ అయ్యర్ల విద్యుద్దీపన ప్రదర్శనలతో వెలిగించింది. ది అడ్రస్ కన్వెన్షన్స్ అండ్ ఎగ్జిబిషన్స్, నర్సింగ్లో నిర్వహించబడిన ఈ కార్యక్రమం హ్యుందాయ్ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా నిర్వహించబడింది మరియు మనోహరమైన సంగీతం, శక్తివంతమైన శక్తి మరియు స్పష్టమైన వినోదం యొక్క మరపురాని సాయంత్రం అందించింది. ఈ కచేరీ హ్యుందాయ్ తన కమ్యూనిటీ కోసం ప్రత్యేకమైన మరియు ఆకర్షణీయమైన అనుభవాలను రూపొందించడంలో నిబద్ధతను బలోపేతం చేసింది.

ఈ సందర్భంగా హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హోల్-టైమ్ డైరెక్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "హ్యుందాయ్లో, చలనశీలతకు మించి అర్థవంతమైన అనుభవాలను సృష్టించడంలో మేము నమ్ముతాము. సంగీతం మరియు సంస్కృతి శక్తి ద్వారా మా కస్టమర్లతో కనెక్ట్ అవ్వడానికి 'హ్యుందాయ్ స్పాట్లైట్' మా ప్రయత్నం. ఈ సంవత్సరం కచేరీలను హైదరాబాద్కు తీసుకురావడానికి మరియు ప్రముఖ కళాకారులతో మా కస్టమర్లకు మరపురాని సంగీత అనుభవాలను అందించడానికి మేము సంతోషిస్తున్నాము." అని అన్నారు. 2023లో ప్రారంభించబడిన హ్యుందాయ్ స్పాట్లైట్ గత రెండు సంవత్సరాలలో వివిధ నగరాల్లో 15 కచేరీలను విజయవంతంగా నిర్వహించింది, ప్రశంసలు పొందిన కళాకారులు మరియు హ్యుందాయ్ కస్టమర్లను చిరస్మరణీయ సంగీత సాయంత్రాల కోసం ఒకచోట చేర్చింది.

AU SMALL FINANCE BANK A SCHEDULED COMMERCIAL BANK

**AU SMALL FINANCE BANK LIMITED**
(A SCHEDULED COMMERCIAL BANK)
నమోదిత కార్యాలయం: 19-ఎ, దూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001, రాజస్థాన్, (ఇండియా)
(CIN:L36911RJ1996PLC011381)

2002 సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం

రుణ ఖాతా NPAగా మారినందున, "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002"లోని సెక్షన్ 13(2) కింద అధీకృత అధికారి పట్టికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు (సమిష్టిగా "రుణగ్రహీతలు" అని పిలుస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు ప్రకారం దశాంశ రుణగ్రహీతలు 60 రోజులలోపు మొత్తం మొత్తాన్ని డిపాజిట్ చేయరు, క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తుల వేలం నుండి ఆ మొత్తాన్ని తిరిగి పొందుతారు. అందువల్ల, డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్తు వడ్డీ మరియు ఖర్చులతో పాటు మొత్తం రుణ మొత్తాన్ని డిపాజిట్ చేయాలని రుణగ్రహీతలకు తెలియజేయబడింది, లేకుంటే ఈ చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కోసం స్వాధీనం చేసుకునే స్వేచ్ఛను కలిగి ఉన్నారు. ఈ నోటీసు అందిన తర్వాత, 2002 చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, అమ్మకం, లీజు లేదా ఇతరత్రా సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయకుండా మీరు నిషేధించబడ్డారని మరియు నిరోధించబడ్డారని రుణగ్రహీతలు గమనించాలి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) %తి/ఒ% రూల్ 3(5) వైపు రుణగ్రహీతల దృష్టిని ఆకర్షిస్తారు, వేలం నోటీసు ప్రచురించబడటానికి ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన తర్వాత రుణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తిని రీడీమ్ చేసుకోవడానికి అర్హులు అవుతారు, ఆ తర్వాత అది ఉనికిలో ఉండదు.

| రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు/ లోన్ అకౌంట్ నెం. | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది మరియు వ్యయం |
|---|---|
| (Loan Ac/ No.) OD6666666666180813,<br>SLN ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ దీని డైరెక్టర్లు శ్రీ మోడిగిరి ఓబులేష్ & శ్రీ మోడిగారి వెంకటేశ్వర్లు (రుణగ్రహీత)<br>శ్రీ మోడిగిరి ఓబులేష్ S/o శ్రీ ఓబులేష్ మోడిగిరి (హామీదారు/తనఖాదారు)<br>శ్రీమతి మోడిగిరి అనురాధ W/o శ్రీమోడిగిరి ఓబులేష్ (హామీదారు/తనఖాదారు)<br>శ్రీ మోడిగిరి వెంకటేశ్వర్లు S/o శ్రీ మోడీగిరి ఓబ్లీష్ (హామీదారు)<br>శ్రీ మోడిగారి వెంకటేశ్వర్లు S/o శ్రీ ఓబులేష్ మోడీగారి (హామీదారు)<br>M/s. SLN ప్రాజెక్ట్లు గతంలో M/s శ్రీ లక్ష్మీ నరసింహా ఏజెన్సీలుగా పిలవబడేవి దీని భాగస్వాములు శ్రీ మోడిగిరి ఓబులేష్ & శ్రీమతి మోడిగిరి అనురాధ (హామీదారు/తనఖాదారు) | 17/5/2025<br>Rs. 24,17,97,406/-<br>17/5/2025 నాటికి ఇరవై నాలుగు కోట్ల పదిహేడు లక్షల తొంబై ఏడు వేల నాలుగు వందల ఆరు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
హైపోథికేషన్ షెడ్యూల్
ప్రస్తుత మరియు భవిష్యత్తు రెండింటిలోనూ బుక్ అప్పులు, జాబితా మరియు కదిలే స్థిర ఆస్తులపై హైపోథికేషన్ ద్వారా మొదటి మరియు ప్రత్యేక ఛార్జ్. తనఖా పెట్టిన స్థిర ఆస్తుల షెడ్యూల్: -
1. ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, స్వతంత్ర ఇల్లు నిల్లా బేరింగ్ నం. 19, 483 33 చదరపు గజాలు కలిగి ఉంది. తెలంగాణాలోని రంగారెడ్డి జిల్లా, సెరిలింగంపల్లి మండలం, హఫీజ్పేట్ గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 80/Aలో "సైప్రస్ పామ్స్" అని పిలువబడే గేటెడ్ కమ్యూనిటీలో భాగంగా ఉన్న విల్లా/ప్లాట్ నంబర్ 19ను కలిగి ఉంది. శ్రీ మోడిగిరి ఓబులేష్ & శ్రీమతి మోడిగిరి అనురాధ యాజమాన్యంలో ఉంది. సరిహద్దు కింద: -
**శ్రీతూర్పు: విల్లా నం. 18, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: విల్లా నం. 20**
2. ఆస్తి మొత్తం భాగం మరియు పార్శిల్, స్వతంత్ర ఇల్లు నిల్లా నం. 84, 429.16 చదరపు గజాలు కలిగి, గేటెడ్ కమ్యూనిటీలో భాగంగా ఉంది, దీనిని "సైప్రస్ పామ్స్" అని పిలుస్తారు, సర్వే నెం. 80/Aలో, హఫీజ్పేట్ గ్రామంలో, శేరిలింగంపల్లి మండలం, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, శ్రీమతి మోడీగిరి ఓబులేష్ & శ్రీమతి మోడీగిరి అనురాధ యాజమాన్యంలో ఉంది. సరిహద్దు కింద: -
**తూర్పు: విల్లా నం. 79, పడమర: రోడ్డు, ఉత్తరం: విల్లా నం. 85, దక్షిణం: విల్లా నం. 83**
3. ఆస్తి మొత్తం భాగం మరియు పార్శిల్, ఫ్లాట్ నం. 1504, 1695 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ప్రాంతం. టవర్ నెం. 18, 15వ అంతస్తు/ 15వ స్థాయిలో "ప్రజయ్ మెగాపోలిస్" అని పేరు పెట్టబడిన మరియు శైలిలో ఉన్న భవనం, తెలంగాణాలోని రంగారెడ్డి జిల్లా, GHMC శేరిలింగంపల్లిసర్కిల్ పరిధిలోని శేరిలింగంపల్లి మండలం, హఫీజ్పేట్ గ్రామంలోని సర్వే నెం. 78 వద్ద ఉంది. శ్రీ లక్ష్మీ నరసింహ ఏజెన్సీల యాజమాన్యంలో ఉంది, ప్రస్తుతం మెస్సర్స్. SLN ప్రాజెక్ట్స్ అని పిలుస్తారు. సరిహద్దులు: -
**తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ & ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై**
4. ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, ఫ్లాట్ నెం. 104, మొదటి అంతస్తు/2వ అంతస్తులో 1695 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన భవనం, "ప్రజయ్ మెగాపోలిస్" అని పేరు పెట్టబడిన మరియు శైలిలో ఉన్న భవనం యొక్క సర్వే నెం. 78 వద్ద ఉంది. శ్రీ లక్ష్మీ నరసింహ ఏజెన్సీస్ యాజమాన్యంలో ఉంది, ప్రస్తుతం మెస్సర్స్. SLN ప్రాజెక్ట్స్ అని పిలుస్తారు. సరిహద్దులు కింద ఉన్నాయి: -
**తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ & ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై**

తేది : 23/05/2025 స్థలం: రంగా రెడ్డి, హైదరాబాద్, తెలంగాణ Authorised Officer AU Small Finance Bank Limited

# ఉక్రెయిన్ నగరాలపై రష్యా దాడి

## వందలాది మంది సైనికులు, పౌరులను విడిచిపెట్టిన రష్యా..

## ఉక్రెయిన్‌పై 367 డ్రోన్లు, క్షిపణులతో భీకర దాడులు

గాజా : ఉక్రెయిన్-రష్యాల మధ్య ఓవైపు యుద్ధ ఖైదీల మార్పిడి జరుగుతున్నప్పటికీ ఇరుదేశాల మధ్య దాడులు మాత్రం ఆగడం లేదు. ఆదివారం వందలాది మంది సైనికులు, పౌరులను విడిచిపెట్టిన రష్యా.. ఉక్రెయిన్‌పై భీకర దాడులకు తెగబడింది. దాదాపు 367 డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేయగా.. వీటిల్లో 12 మంది మృతిచెందారు. మూడేళ్ల యుద్ధంలో ఒకేసారి ఈ స్థాయిలో డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేయడం ఇదేతొలిసారి అని ఉక్రెయిన్ సైనిక వర్గాలు వెల్లడించాయి. యుద్ధ ఖైదీల అప్పగింతలో భాగంగా శుక్రవారం ఇరుపక్షాలు 390 మంది చొప్పున మార్పిడి చేసుకోగా శనివారం 307 మందిని ఇరుదేశాలు మార్పిడి చేసుకున్నాయి. తాజాగా మరో 303 సైనికులను పరస్పరం అప్పగించుకున్నట్లు రష్యా రక్షణశాఖ వెల్లడించింది. ఈ ప్రకటన రాకముందు కీవ్‌తోపాటు ఇతర ప్రాంతాలపై మాస్కో భీకర దాడులు చేసింది. ఒకేరోజు 69 క్షిపణులతో పాటు 298 డ్రోన్లలో విరుచుకుపడింది. వీటిలో ఇరాన్ రూపొందించి షాహెద్ డ్రోన్లు కూడా ఉన్నట్లు సమాచారం. మొత్తంగా ఈ దాడుల్లో 12 మంది చనిపోగా.. అనేకమంది గాయాలపాలయ్యారు.

ఉక్రెయిన్‌లోని 30 నగరాలు, గ్రామాలపై ఉద్దేశపూర్వక దాడులు జరిగాయని అధ్యక్షుడు జెలెన్స్కీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రష్యాపై ఆంక్షలు విధించాలని పాశ్చాత్య దేశాలను అభ్యర్థించారు. రష్యా నాయకత్వంపై బలమైన ఒత్తిడి తీసుకువస్తే తప్పితే ఈ దారుణాలకు అడ్డుకట్ట వేయలేమన్నారు.



# ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశమంతా ఏకమైంది..

■ ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావన ■ మన ధైర్యం, దేశభక్తితో నిండిన నవభారతానికి నిదర్శనం ■ నక్సలిజం నిర్మూలనలో గర్వించే విజయం సాధించాం ■ నక్సల్ ఎక్కువగా ఉన్న దంతే వాడలోనూ విద్యావికాశం జరుగుతోంది ■ ఇప్పుడు జన్మించిన పిల్లలను 'సిందూర్' అని పేరుపెట్టుకుంటున్నారు ■ విశాఖలో మరోమారు మన యోగా గురించి ప్రపంచానికి చాటి చెపుదాం ■ 122వ మన్కీ బాత్ లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ సమయంలో మన దళాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేశాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆదివారం మన్కీ బాత్ 122వ కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి మోదీ మన్కీ బాత్లో ప్రసంగించారు.

'ఉగ్రవాదనికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో ఆపరేషన్ సిందూర్ కొత్త ఉత్సాహాన్ని నింపింది. మన దళాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేశాయి. దేశ ప్రజలను ఇది ఎంతగానో ప్రభావితం చేసింది. అనేక కుటుంబాలు దీనిని తమ జీవితాల్లో భాగం చేసుకున్నారు. ఆపరేషన్ సమయంలో జన్మించిన చిన్నారులకు పలువురు సిందూర్ అని నామకరణం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశమంతా ఏకమైంది. నేడు ప్రతి భారతీయుడు ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే సంకల్పంతో ఉన్నాడు. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు.. మన ధైర్యం, దేశభక్తితో నిండిన నవభారతానికి నిదర్శనం.

అనేక నగరాలు, గ్రామాలు, పట్టణాలో తిరంగ యాత్రలు నిర్వహించారు. మొత్తం దేశాన్ని దేశభక్తితో నింపింది మరియు దానిని త్రివర్ణ పతాకం రంగుల్లో చిత్రించింది. దేశంలోని అనేక నగరాలు, గ్రామాలు మరియు చిన్న పట్టణాల్లో తిరంగ యాత్రలు నిర్వహించబడటం మీరు చూసి ఉంటారు. దేశ సాయుధ దళాలకు గౌరవం మరియు గౌరవం ఇవ్వడానికి వేలాది మంది త్రివర్ణాన్ని పట్టుకుని బయటకు వచ్చారు. చాలా నగరాల్లో, పెద్ద సంఖ్యలో యువత పౌర రక్షణ వాలంటీర్లుగా మారడానికి కలిసి వచ్చారు... మరియు చండీగఢ్ నుండి వచ్చిన వీడియోలు వైరల్ కావడం మనం చూశాము. సోషల్ మీడియాలో కవితలు రాయబడుతున్నాయి, సంకల్ప గీతాలు పాడబడుతున్నాయి. చిన్న పిల్లలు తమలో దాగి ఉన్న గొప్ప సందేశాలను కలిగి ఉన్న చిత్రాలను రూపొందిస్తున్నారు. పౌర రక్షణ వాలంటీర్లుగా మారేందుకు అనేక నగరాల నుంచి యువత ముందుకు వచ్చారు' అని మోదీ పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' దేశ ప్రజలను ఎంతగానో ప్రభావితం చేసిందంటే, అనేక కుటుంబాలు దానిని తమ జీవితంలో ఒక భాగంగా చేసుకున్నాయి. బీహార్లోని కతిహార్, యూపీలోని కుషినగర్ మరియు అనేక ఇతర నగరాల్లో, ఆ కాలంలో జన్మించిన పిల్లలను 'సిందూర్' అని పిలుస్తారు.

భారతదేశంలో తయారైన ఆయుధాలు, పరికరాలు మరియు సాంకేతికత శక్తితో పాటు. ఇందులో 'ఆత్మనిర్భర్ భారత్' సంకల్పం కూడా ఉంది. మన ఇంజనీర్లు, మన సాంకేతిక నిపుణుల చెమట, నిజానికి, ప్రతి ఒక్కరి చెమట... ఈ విజయంలో పాలుపంచుకుంది. ఈ ప్రచారం తర్వాత, 'స్థానిక స్వరం' గురించి దేశవ్యాప్తంగా ఒక నూతన శక్తి కనిపిస్తుంది. అనేక విషయాలు హృదయాన్ని తాకుతాయి. ఒక తల్లిదండ్రులు ఇలా వ్యాఖ్యానించారు, "ఇప్పుడు మనం మన పిల్లల కోసం భారతదేశంలో మాత్రమే తయారైన బొమ్మలను కొనుగోలు



చేస్తాము. దేశభక్తి బాల్యం నుండే ప్రారంభమవుతుంది." కొన్ని కుటుంబాలు, "మనం మన తదుపరి సెలవులను దేశంలోని ఏదైనా అందమైన ప్రదేశంలో గడుపుతాము" అని ప్రతిజ్ఞ చేశాయి. చాలా మంది యువకులు 'భారతదేశంలో వివాహం' సందర్భంగా దేశంలోనే వివాహం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఎవరో కూడా, "ఇప్పుడు మనం ఏ బహుమతి ఇచ్చినా, అది భారతీయ కళాకారుడిచే చేయబడుతుంది" అని అన్నారు. మరోవైపు మావోయిస్టుల హింసాత్మక చర్యలు క్రమంగా తగ్గుతున్నాయని తెలిపారు. దంతెవాడ ఆపరేషన్లో జవాన్లు చూపిన సాహసాన్ని ఆయన కొనియాడారు. నక్సలిజానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతోందన్నారు. నక్సలిజం నిర్మూలనలో గర్వించే విజయం సాధించామన్నారు.

**సంగారెడ్డి మహిళలు స్కైవారియర్స్..** తెలంగాణలోని సంగారెడ్డి మహిళల గురించి ప్రధాని మోదీ మన్కీ బాత్లో ప్రస్తావించారు. వారు వ్యవసాయంలో డ్రోన్లను వినియోగించడాన్ని ఆయన ప్రశంసించారు. గ్రామీణ మహిళలు డ్రోన్ ఆపరేటర్లుగా శిక్షణ పొంది.. పండ్ల తోటలపై పురుగుల మందులు ఇతర అవసరాల కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారన్నారు. డ్రోన్ దీదీలను 'స్కై వారియర్స్' అని మోదీ అభివర్ణించారు. భారతదేశంలో తయారైన ఆయుధాలు, పరికరాలు మరియు సాంకేతికత శక్తితో పాటు. ఇందులో 'ఆత్మనిర్భర్ భారత్' సంకల్పం కూడా ఉంది. మన ఇంజనీర్లు, మన సాంకేతిక నిపుణుల చెమట, నిజానికి, ప్రతి ఒక్కరి చెమట... ఈ విజయంలో పాలుపంచుకుంది. ఈ ప్రచారం తర్వాత, 'స్థానిక స్వరం' గురించి దేశవ్యాప్తంగా ఒక నూతన శక్తి కనిపిస్తుంది. అనేక విషయాలు హృదయాన్ని తాకుతాయి. ఒక తల్లిదండ్రులు ఇలా వ్యాఖ్యానించారు, "ఇప్పుడు మనం మన పిల్లల కోసం భారతదేశంలో మాత్రమే తయారైన బొమ్మలను కొనుగోలు చేస్తాము. దేశభక్తి బాల్యం నుండే ప్రారంభమవుతుంది." కొన్ని కుటుంబాలు, "మనం మన తదుపరి సెలవులను దేశంలోని ఏదైనా అందమైన ప్రదేశంలో గడుపుతాము" అని ప్రతిజ్ఞ చేశాయి. చాలా మంది యువకులు 'భారతదేశంలో వివాహం' సందర్భంగా దేశంలోనే వివాహం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఎవరో కూడా, "ఇప్పుడు మనం ఏ బహుమతి ఇచ్చినా, అది భారతీయ కళాకారుడిచే చేయబడుతుంది" అని అన్నారు.

జూన్ 21న ఆంధ్రప్రదేశ్లో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమం గురించి మోదీ మాట్లాడారు. విశాఖపట్నంలో జరగనున్న ఈ కార్యక్రమానికి మోదీ హాజరుకానున్నారు. విశాఖ ప్రకృతి సౌందర్యానికి ప్రసిద్ధి, ఆ ప్రదేశంలో యోగా చేయడం అనుభూతిని మరింత గొప్పగా చేస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

**పెరిగిన సింహాల సంఖ్య..** దేశంలో సింహాల సంఖ్య ఆశించిన స్థాయిలో పెరుగుతోందని మోదీ తెలిపారు. గత ఐదేళ్లలో గుజరాత్లోని గిర్లో 674 నుంచి 891కి చేరిందన్నారు. ఫారెస్ట్ ఆఫీసర్లుగా ఎక్కువ మంది మహిళలను నియమించిన తొలిరాష్ట్రంగా గుజరాత్ నిలిచిందన్నారు.

**'మావోయిస్టుల చర్యలు తగ్గుతున్నాయి'** మరోవైపు మావోయిస్టుల హింసాత్మక చర్యలు క్రమంగా తగ్గుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దంతెవాడ ఆపరేషన్లో జవాన్లు చూపిన సాహసాన్ని ఆయన కొనియాడారు. నక్సలిజానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతోందని చెప్పారు. నక్సలిజం నిర్మూలనలో గర్వించే విజయం సాధించామన్నారు. తెలంగాణలోని సంగారెడ్డి మహిళల గురించి ప్రధాని మోదీ మన్కీ బాత్లో ప్రస్తావించారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని ఆయన ప్రశంసించారు. ఇదిలా ఉండగా, ఎన్డీఏ మీటింగ్కు హాజరయిన సీఎంలు, డిప్యూటీ సీఎంలు, మంత్రులు అందరూ మన్కీ బాత్ కార్యక్రమంలో మోదీ మాటలను ఆలకించారు. 'ప్రజలు మరియు మనస్సుల మధ్య సంబంధం... ప్రజా భాగస్వామ్యం'. నేను మీ అందరినీ కూడా కోరుతున్నాను... రండి, ఈ సందర్భంగా మనం ప్రతిజ్ఞ చేద్దాం - మన జీవితాల్లో సాధ్యమైన చోటల్లా, దేశంలో తయారైన ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇస్తాము. ఇది కేవలం ఆర్థిక స్వావలంబనకు సంబంధించిన విషయం కాదు... ఇది దేశ నిర్మాణంలో పాల్గొనే భావన. మనలో ఒక అడుగు భారతదేశ పురోగతికి భారీ సహకారంగా మారవచ్చు.

'మన్ కీ బాత్'లో మనం ఇప్పటికే ఛత్తీస్గఢ్లో జరిగే బస్తర్ ఒలింపిక్స్ మరియు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సైన్స్ ల్యాబ్ గురించి చర్చించాము. ఇక్కడి పిల్లలు సైన్స్ పట్ల మక్కువ కలిగి ఉన్నారు. వారు క్రీడలలో కూడా గొప్పగా రాణిస్తున్నారు. ఈ ప్రాంతాలలో నివసించే ప్రజలు ఎంత ధైర్యంగా ఉన్నారో ఇటువంటి ప్రయత్నాలు ప్రతిబింబిస్తాయి. ఈ ప్రజలు చాలా సవాళ్ల మధ్య తమ జీవితాలను మెరుగుపరుచుకునే మార్గాన్ని ఎంచుకున్నారు.

దంతేవాడ జిల్లా 10వ మరియు 12వ తరగతి పరీక్షల ఫలితాలు అద్భుతంగా ఉన్నాయని తెలిసి నేను చాలా సంతోషంగా ఉన్నాను. దాదాపు తొంభై ఐదు శాతం ఫలితాలతో, ఈ జిల్లా 10వ తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో ఉంది. 12వ తరగతి పరీక్షల్లో, ఈ జిల్లా ఛత్తీస్గఢ్లో ఆరవ స్థానాన్ని దక్కించుకుంది. ఊహించుకోండి! ఒకప్పుడు మావోయిజం శిఖరాగ్రంలో ఉన్న దంతేవాడ... నేడు అక్కడ విద్యా జెండా ఎగురుతోంది. ఇటువంటి మార్పులు మనందరినీ గర్వంతో నింపుతున్నాయి.

# ఆపరేషన్ సిందూర్ భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని పెంచింది

■ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారికి గట్టి సమాధానం ■ సాయుధ దళాలను, ప్రధాన మంత్రి మోదీని అభినందనలు
■ ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంల భేటీ లో తీర్మానం ■ సు పరిపాలన లక్ష్యంగా అన్ని రాష్ట్రాలకు సూచనలు
■ వ్యక్తిగత పనుల కారణంగా హాజరు కాని ఏపీ సీఎం చంద్రబాబు ■ ఏపి తరుపున ప్రత్యేక ఆకర్షణగా నిలచిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ సందర్భంగా సైనిక దళాలు చూపిన పరాక్రమాన్ని, ఆ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. దీనిని ప్రతిపాదించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ శిందే ఆపరేషన్ సిందూర్ భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని కొనియాడారు. ప్రధాని మోదీ ఎల్లప్పుడూ సైనిక దళాలకు మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు, వారిని పెంచిపోషిస్తున్న వారికి గట్టి గుణపాఠం చెప్పినట్లు తెలిపారు.

దేశవ్యాప్తంగా కులగణనను చేపట్టడంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసిస్తూ మరో తీర్మానాన్ని కూడా ఈ సమావేశం ఆమోదించింది. ప్రధాని మోదీ ప్రభుత్వం మూడో పదవీకాలంలో మొదటి వార్షికోత్సవం వంటి అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్టు తెలుస్తోంది. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి ఈ సమావేశంలో నివాళులు అర్పించారు. ఇక ఈ సమావేశంలో ఎన్డీఏ ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల్లో చేపట్టిన ప్రభావవంతమైన కార్యక్రమాలు, పథకాలను వివరించారు.

ఆపరేషన్ సింధూర్ విజయంలో సాయుధ బలగాలు, మోదీ నాయకత్వాన్ని అభినందిస్తూ ఒక తీర్మానాన్ని శివసేన నేత, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే ప్రవేశపెట్టారు. ఆపరేషన్ సిందూర్తో దేశ ప్రజల్లో నైతిక స్థైర్యం, ఆత్మస్థైర్యం




పెరిగిందని ఆ తీర్మానం పేర్కొంది. మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ, సాయుధ బలగాలను ప్రధాని వెన్నంటి పోత్సహిస్తూ వచ్చారని, ఉగ్రవాదులు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారికి ఆపరేషన్ సిందూర్ గట్టి సమాధానం ఇచ్చిందని తెలిపింది.

**కీలక అంశాలు..**

జాతీయ భద్రత, ఆపరేషన్ సిందూర్: పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లోని తొమ్మిది ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని భారతదేశం ఇటీవల నిర్వహించిన ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయినందుకు సాయుధ దళాలను, ప్రధాన మంత్రి మోదీని అభినందించడానికి ఈ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది

కుల గణన: సామాజిక న్యాయం వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తూ, రాబోయే జాతీయ జనాభా లెక్కింపులో కుల గణనను చేర్చాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశంసిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించనుంది. సుపరిపాలన: ముఖ్యమంత్రులు తమ తమ రాష్ట్రాల నుండి ప్రభావవంతమైన కార్యక్రమాలు, పథకాలను సభలో ప్రస్తావిస్తారు. పరస్పర సహకారాన్ని పెంపొందించడం, కూటమి అంతటా వినూత్న పాలనా నమూనాలను పంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుంటారు. 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా భారత సైన్యం పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసిన కొన్ని రోజుల తర్వాత ఈ సమావేశం జరిగింది. జాతీయ భద్రతపై ఎన్డీఏ ప్రభుత్వ వైఖరిని బలోపేతం చేయడానికి, సరిహద్దు వెంబడి ఇండియా చేపట్టిన ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ తర్వాత ఏకీకృత సందేశాన్ని పంపడానికి ఈ సమావేశం ఒక సమన్వయ ప్రయత్నంగా భావిస్తున్నారు.

ఆదివారం ఒక్కరోజు జరిగే ఈ సమావేశంలో ప్రధాని మోదీతో పాటు కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్నాథ్సింగ్, జేపీ నడ్డా పాల్గొన్నారు. టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు మినహా 19 ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు ఈ సమావేశానికి హాజరయ్యారు. వారిలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, ఉత్తర్ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, దిల్లీ సీఎం రేఖా గుప్తా, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, రాజస్థాన్ సీఎం భజన్లాల్ శర్మ, నాగాలాండ్ సీఎం నెఫ్యూ రియో, మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా, త్రిపుర సీఎం మాణిక్ సాహా, అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూ, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్చరణ మాఝి, హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీ, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గోవా సీఎం ప్రమోద్ సావంత్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ ఉన్నారు.

# భారత్ టార్గెట్‌గా పాక్ అణ్వాయుధాలు

## అణ్వాయుధాలను ఆధునీకరిస్తున్న పాకిస్తాన్.. అందుకు సహకరిస్తున్న చైనా..

### అమెరికా ఇంటెల్ రిపోర్టులో కీలక విషయాలు..

పెషావర్ : పాకిస్తాన్ తన అణ్వాయుధాలను ఆధునీకరిస్తోందని అమెరికా ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఆదివారం విడుదల చేసిన నివేదికలో తెలిపింది. తాజా వరల్డ్ థ్రెట్ అసెస్మెంట్ నివేదిక ప్రకారం, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చైనా నుండి సైనిక, ఆర్థిక మద్దతుతో ఆధునీకరిస్తోందని వెల్లడించింది. భారతదేశాన్ని అస్తిత్వ ముప్పుగా భావిస్తోందని చెప్పింది. పాకిస్తాన్ సైన్యం ప్రాధాన్యతలో ప్రాంతీయ పొరుగు దేశాలతో సరిహద్దు ఘర్షణలు, అణ్వాయుధాల నిరంతర ఆధునీకరణ వంటి లక్ష్యాలు ఉండొచ్చని నివేదిక తెలిపింది.



"పాకిస్తాన్ భారతదేశాన్ని అస్తిత్వ ముప్పుగా భావిస్తుంది, భారతదేశం సాంప్రదాయ సైనిక ఆధిక్యతను భర్తీ చేయడానికి, బ్యాటిల్ ఫీల్డ్ అణ్వాయుధాల అభివృద్ధితో సహా దాని సైనిక ఆధునీకరణ ప్రయత్నాలను కొనసాగిస్తుంది" అని నివేదిక పేర్కొంది. పాకిస్తాన్ తన అణ్వాయుధాలను ఆధునీకరించడంతో పాటు అణ్వాయుధ పదార్థాల భద్రత, అణు నియంత్రణను కొనసాగిస్తోందని, పాకిస్తాన్ దాదాపుగా విదేశీ సరఫరాదారులు, మధ్యవర్తుల నుంచి సామూహిక విధ్వంసక ఆయుధాలు వర్తించే వస్తువులను కొనుగోలు చేస్తోందని నివేదిక తెలిపింది.

# పలు రాష్ట్రాల్లో జూన్ 19న అసెంబ్లీ ఉప ఎన్నికలు



న్యూఢిల్లీ: భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తాజాగా గుజరాత్, కేరళ, పంజాబ్, పశ్చిమ బెంగాల్లోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు నిర్వహించబోయే ఉప ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించింది. జూన్ 19 (గురువారం)న ఆయా నియోజక వర్గాల్లో పోలింగ్ జరగనుంది. జూన్ 23 (సోమవారం)న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. గుజరాత్లో రెండు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనుండగా, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్లలో ఒక్కొక్క అసెంబ్లీలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. గుజరాత్లో, సిట్టింగ్ ఎమ్మెల్యే కర్సన్భాయ్ పంజాభాయ్ సోలంకి మృతితో కాడి స్థానానికి ఉప ఎన్నిక తప్పనిసరి అయింది. సిట్టింగ్ సభ్యుడు భయానీ భూపేంద్రభాయ్ గండుభాయ్ రాజీనామా కారణంగా రాష్ట్రంలోని విశావదర్ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. కేరళలో, పి వి అన్వర్ రాజీనామా చేయడంతో నీలంబర్ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. సిట్టింగ్ సభ్యుడు గురుప్రీత్ బస్సీ గోగి మృతి కారణంగా పంజాబ్లోని లూథియానా స్థానంలో ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. పశ్చిమ బెంగాల్లోని కలిగంజ్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. కాగా భారత కూటమి మిత్రపక్షమైన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)తో భాగస్వామ్యం లేకుండా విశావదర్, కాడి అసెంబ్లీ స్థానాలకు స్వతంత్రంగా పోటీ చేయనున్నామని గుజరాత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శక్తిసిన్హ్ గోహిల్ గతంలో ప్రకటించారు. ఉప ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ ప్రక్రియ మే 26న ప్రారంభమవుతుంది. నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి తేదీ జూన్ 2. వీటి పరిశీలన జూన్ 3న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ జూన్ 5గా ఎన్నికల సంఘం ప్రకటించింది.

# మహ్మద్ యూనస్ ఉగ్రవాద నాయకుడు..

## బంగ్లాదేశ్ ని అమెరికాకు అమ్మేస్తున్నాడు.. మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన వ్యాఖ్యలు..



ఢాకా : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత షేక్ హసీనా, తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్పై విరుచుకుపడ్డారు. ఆయన బంగ్లాదేశ్ని అమెరికాకు అమ్మేస్తున్నారని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ నెలలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని సైన్యం పిలుపునిచ్చిన తర్వాత, తాను రాజీనామా చేస్తానని యూనస్ బెదిరించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మహ్మద్ యూనస్ తీవ్రవాద గ్రూపుల మద్దతుతో పరిపాలన చేస్తున్నారని షేక్ హసీనా ఆరోపించారు. ఇటీవల తన పార్టీ అవామీ లీగ్పై నిషేధం విధించడాన్ని ఆమె ఖండించారు. దీనిని రాజ్యాంగ విరుద్ధమని అభివర్ణించారు. బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు, తన తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ గుర్తు చేసుకుంటూ.. సెయింట్ మార్టిన్స్ ద్వీపాన్ని అమెరికాకు ఇవ్వడానికి నిరా కరించినందుకు ఆయన హత్యకు గురయ్యారని చెప్పారు. "అమెరికా సెయింట్ మార్టిన్స్ ద్వీపాన్ని కోరుకున్నప్పుడు, నా తండ్రి అంగీకరించలేదు. ఆయన తన ప్రాణాలను అర్పించాల్సి వచ్చింది. నాకు అలాంటి విధి వచ్చింది. ఎందుకంటే అధికారంలో ఉండటానికి దేశాన్ని అమ్మేయాలనే ఆలోచన నాకు ఎప్పుడూ రాలేదు" అని ఆమె ఫేస్బుక్ పోస్టులో చెప్పింది. "ఈ దేశ ప్రజలు జాతిపిత బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ పిలుపునకు స్పందించి, ఆయు ధాలు చేపట్టి పోరాడి, మూడు మిలియన్ల మందిని విడిపించడానికి తమ ప్రాణాలను అర్పించిన దేశం ఇది. ఆ దేశ నేలలో ఒక్క అంగుళం కూడా ఎవరికీ వదులుకోవాలనే ఉద్దేశ్యం ఎవరికీ ఉండదు. కానీ ఈ రోజు ఎంత దురదృష్టం. అలాంటి వ్యక్తి(యూనస్) అధికారంలోకి వచ్చాడు, మొత్తం దేశ ప్రజలచే పూర్తిగా ప్రేమించబడే వ్యక్తి, ప్రపంచం ప్రేమించబడే వ్యక్తి అయిన ముజిబుర్ రెహమాన్కి యూనస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం జరిగింది.?" అని ఆమె ప్రశ్నించారు. తీవ్రవాద గ్రూపుల సహాయంతో యూనస్ ప్రభుత్వ నియంత్రణ చేజిక్కించుకున్నారని హసీనా ఆరోపించారు. యూనస్ ఉగ్రవాదుల సాయంతో, అంతర్జాతీయ నిషేధించిన వారితో కలిసి అధికారాన్ని చేజిక్కించు కున్నారని ఆమె దుయ్యబట్టారు. ప్రస్తుతం బంగ్లాదేశ్ ఉగ్రవాద రాజ్యాంగా ఉందని అన్నారు. ఈ తీవ్రవాద నాయకుడికి గొప్ప బెంగాలీ దేశం యొక్క రాజ్యాంగాన్ని తాకే హక్కు లేదని, అతడిని ప్రజలు ఎన్నుకోలేదు, కాబట్టి అతను చట్టాలను ఎలా మార్చగలడు..? అవామీ లీగ్ని ఎలా నిషేధించగలడు అని హసీనా ప్రశ్నించారు.

# కుమారుడిపై లాలూ బహిష్కరణ వేటు



పాట్నా : రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసా ద్ యాదవ్ తన పెద్ద కుమారుడు, మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ ను పార్టీ నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. తమ కుమారుడు వ్యక్తిగత జీవితంలో నైతిక విలువలను విస్మరించేలా చేస్తున్న చర్యలు.. సామాజిక న్యాయం కోసం పార్టీ చేస్తున్న సమష్టి పోరాటాన్ని బలహీనపరు స్తున్నాయని లాలూ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తేజ్ ప్రతాప్ ప్రవర్తన కుటుంబ విలువలు, సంప్రదాయాల కు అనుగుణంగా లేదని అన్నారు. ఈ కారణాల వల్ల అతడిని పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇకపై తేజ్ ప్రతాప్కు ఆర్జేడీ పార్టీలో, తమ కుటుంబంలో స్థానం లేదని స్పష్టం చేశారు. శనివారం తేజ్ ప్రతాప్ ఫేస్బుక్లో తాను రిలేషన్షిప్లో ఉన్నానంటూ పెట్టిన పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారడంతో లాలూ ప్రసాద్ ఈ చర్యలు తీసుకున్నారు.

**అసలేమయ్యిందంటే? :** శనివారం తేజ్ ప్రతాప్ ఫేస్బుక్లో ఒక పోస్టు ప్రత్యక్షమైంది. ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో దానిలో ంది. ఆమె పేరు అనుష్క యాదవ్ అని, గత 12 ఏళ్లుగా తాము రిలేషన్లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇది కాస్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. అనంతరం దీనిపై ఆయన ఎక్స్ వేదికగా వివరణ ఇస్తూ.. తన సోషల్ మీడియాను ఎవరో హ్యాక్ చేశారని తెలిపారు. తన కుటుంబ గౌరవాన్ని దెబ్బతీసేందుకే ఎవరో ఇలాంటి పోస్టు చేశారని ఆరోపించారు. ఆ ఫొటో సైతం ఎడిట్ చేసిందని వెల్లడించారు. ఇలాంటి పుకార్లను నమ్మవద్దని తన అభిమానులను కోరారు.

# టోల్ పాస్.. ఇక అన్ లిమిటెడ్ ఫ్రీ జర్నీ

## ఏడాదంతా ప్రయాణానికి ఒకేసారి చెల్లింపు వ్యవస్థ



న్యూఢిల్లీ : ప్రయాణాల్లో తరచూ టోల్ ట్యాక్స్, ఫాస్ట్ ట్యాగ్ రీఛార్జ్ లతో ఇబ్బంది పడుతున్నారా.. అందుకే కేంద్ర ప్రభుత్వం ఒక బంపరాఫర్ తీసుకొస్తోంది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న అన్ని జాతీయ రహదారులపై ఏడాదంతా ప్రయాణానికి ఒకేసారి చెల్లింపు వ్యవస్థను ప్రవేశపెట్టగల కొత్త టోల్ పాలసీని అభివృద్ధి చేసే ప్రక్రియలో ఉంది. ఈ ప్రతిపాదిత స్కీమ్ లక్ష్యం వాహన యజమానులకు సజావుగా, అంతరాయం లేని ప్రయాణాన్ని అందించడం, తరచుగా టోల్ టాప్-అప్ల అవసరాన్ని తొలగించడం, భారతదేశ జాతీయ రహదారి నెట్వర్క్ అంతటా ఒకే డ్రైవింగ్ అనుభవాన్ని అందించాలన్న లక్ష్యంతో కేంద్రం ఈ స్కీమ్ తీసుకొచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఈ స్కీమ్ ముసాయిదా ప్రతిపాదనలో భాగంగా, వాహన యజమానులకు త్వరలో రూ.3,000 వార్షిక రుసుము చెల్లించే అవకాశం కలగొచ్చు. తద్వారా వారు ఏడాది పొడవునా జాతీయ రహదారులు, ఎక్స్ప్రెస్వేలు, రాష్ట్ర ఎక్స్ప్రెస్వేలపై స్వేచ్ఛగా, పరిమితులు లేకుండా ప్రయాణించవచ్చు. కొత్తగా తీసుకురాబోతున్న ఈ స్కీమ్ లో రెండు చెల్లింపు విధానాల్ని తీసుకురాబోతున్నారు. మొదటిది వార్షిక పాస్, దీనికి ప్రతి సంవత్సరం రూ. 3,000 ఫ్లాట్ పేమెంట్ చేయాల్సి ఉంటుంది. ఇది వినియోగదారులకు టోల్ రోడ్లపై అపరిమిత జర్నీని అందిస్తుంది. రెండవది దూరాన్ని బట్టి పాస్ తీసుకునే సౌలభ్యం. ఈ స్కీం కింద వినియోగదారులు 100 కిలోమీటర్లకు రూ. 50 ఫిక్స్డ్ అమౌంట్ చెల్లిస్తారు. దీనికి అదనపు డాక్యుమెంటేషన్ కూడా ఏమీ ఉండదు.

# నిరంతరంగా ఎదుగుతున్న భారత్

## సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ట్వీట్

భారత దేశం నేడు జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగవ శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందన్న అధికారిక ప్రకటనపై వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షాన్ని వెలిబుచ్చారు. ఇదే క్రమంలో త్వరలో జర్మనీని కూడా అధిగమించి ప్రపంచంలో అతి పెద్ద మూడవ ఆర్థిక శక్తిగా నిలబడుతుందన్న విశ్వాసాన్ని మంత్రి వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతల్ని స్వీకరించినప్పుడు ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న మన దేశ ఆర్థిక వ్యవస్థ ఈ విధంగా నిరంతరం ప్రగతి మార్గంలో పయనించడానికి ప్రధాని మోడీ నాయకత్వంలో స్పష్టమైన లక్ష్యంతో నిరంతరం "టీమ్ ఇండియా" చేసిన కృషే కారణమని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ తరుణంలో '%శ%' వేదికగా మంత్రి స్పందిస్తూ...2047 నాటికి ప్రపంచంలో అతిపెద్ద లేదా రెండవ స్థానానికి భారత్ ఎదగడం ఖాయమని, ఆ దిశగా దేశ ప్రజలంతా ఉమ్మడిగా కృషి చేసి "వికసిత భారతావని" ఆవిష్కారానికి నడుం బిగించాలని మంత్రి పిలుపునిచ్చారు. విజయవంతమవుతున్న ఈ ప్రయాణానికి దిశ,నిర్దేశాలు చూపుతున్న ప్రధాని మోడీకి మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.



# ఈ ఏడాదంతా వర్షాలే

**(మేజర్ న్యూస్, విశాఖపట్నం సిటీ ప్రతినిధి)**

ఈ నెల 27న కేరళలోకి నైరుతి అగమనం.. గతంలో కంటే 5 రోజుల ముందుగానే రుతు పవనాలు ప్రవేశించనున్నాయి.

ఏటా నైరుతి రుతుపవనాలు కేరళను ఎప్పుడు తాకుతాయా? అని యావత్ భారతదేశం ఎంతో ఉత్కంఠతో ఎదురు చూస్తుంది. సకాలంలోనే అవి కేరళలోకి ప్రవేశించాలని దేశ ప్రజానీకం కోరుకుంటుంది. అయితే ఈ ఏడాది సకాలంలో కాదు.. ఐదు రోజులు ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) చల్లని వార్త చెప్పింది. అంతేకాదు.. సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని కూడా కుండబద్దలు కొట్టింది.

సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ ఒకటో తేదీన కేరళను తాకుతాయి. అయితే ఒక్కోసారి వీటి రాక ఒకింత ఆలస్యమవుతుంది. ఇలా 'నైరుతి' రాక ఆలస్యమైతే దాని ప్రభావం వర్షపాతంపై పడుతుంది. అయితే ఈ సంవత్సరం ఈ రుతుపవనాల ఆగమనం ముందుగానే కాదు.. సాధారణానికి మించి వర్షాలను కురిపిస్తాయని ఐఎండీ తేటతెల్లం చేసింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నైరుతి రుతుపవనాల సీజను కొనసాగుతుంది. ఈ సీజనులో దేశం మొత్తమ్మీద సగటున 87 సెం.మీల వర్షం కురుస్తుంది. ఈ సంవత్సరం 105 శాతం వర్షపాతం (91.35 సెం.మీలు) నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. అంటే సాధారణంకంటే దాదాపు ఐదు సెం.మీలు అధికంగా వర్షం కురిసే వీలుందన్న మాట! కొన్నాళ్ల క్రితం పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలను బట్టి ఈ ఏడాది అరకొర వానలకు కారణమయ్యే ఎల్నినో పరిస్థితులు ఉండవచ్చని వాతావరణ నిపుణులు అనుమానం వ్యక్తం చేశారు. అయితే అందుకు భిన్నంగా ఎల్నినో పరిస్థితులుండవని, వర్షాలు ఆశాజనకంగా కురవడానికి దోహదపడే లానినా ప్రభావమే ఈ రుతుపవనాల సీజనులో కొనసాగుతుందని ఐఎండీ గత నివేదికలోనే వివరించింది.

నైరుతి రుతుపవనాలు కేరళలోకి మే 27నే ప్రవేశించనున్నాయని ప్రకటించింది. నైరుతి ఆగమనంపై గడచిన 20 ఏళ్లలో అంటే.. 2005 నుంచి 2024 వరకు ఒక్క 2015 మినహా మిగిలిన అన్ని సంవత్సరాలూ ఐఎండీ వేసిన అంచనాలు నిజమయ్యాయి. సాధారణంగా నైరుతి రుతుపవనాలు కేరళ నుంచి జూన్ ఏడో తేదీకల్లా ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ (అనంతపురం)లోకి ప్రవేశిస్తాయి. ఈ ఏడాది అవి ఐదు రోజులు ముందుగా కేరళను తాకడం వల్ల జూన్ రెండు మూడు తారీఖులకల్లా ఆంధ్రప్రదేశ్లోకి ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. కాగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందస్తుగా కేరళలోకి ప్రవేశించడమే కాదు.. వర్షాలు సమృద్ధిగా కురవడంతో పాటు సాధారణానికి మించి వర్షాలు కురుస్తాయని ప్రకటించడం ఇప్పుడు రైతాంగానికే కాదు.. పారిశ్రామిక, వాణిజ్య వర్గాలకు ఎంతో ఊరటనిస్తోంది.

**ఏ ఏడాది ఎప్పుడు ప్రవేశం?**

గడచిన ఐదేళ్లలో కేరళను నైరుతి రుతుపవనాలు ఎప్పుడు తాకాయన్నది పరిశీలిస్తే..

| సంవత్సరం | తాకిన తేది | అంచనా తేది |
|---|---|---|
| 2020 | జూన్ 1 | జూన్ 5 |
| 2021 | జూన్ 3 | మే 31 |
| 2022 | మే 29 | మే 27 |
| 2023 | జూన్ 8 | జూన్ 4 |
| 2024 | మే 30 | మే 31 |

తెలుగు రాష్ట్రాల్లో ఈ ఏడాది వేసవి ఛాయలు మార్చి ఆఖరి నుంచే మొదలయ్యాయి. సాధారణంకంటే 4-5 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతూ దడ పుట్టించాయి. కానీ మూడు వారాల నుంచి పరిస్థితిలో కాస్త మార్పు వచ్చింది. కొంతసేపు మండుటెండలు, అంతలోనే ఉరుములు, మెరుపులు, వర్షం, ఈదురు గాలుల (దీనిని థండర్ స్టార్మ్ యాక్టివిటీగా



పేర్కొంటారు)తో భిన్న వాతావరణం కొనసాగుతోంది. ఫలితంగా ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టి వేసవి తాపం అంతగా అనిపించడం లేదు. వడగాడ్పుల ప్రభావం కూడా ఏమంత చూపడం లేదు. అయితే ఈ పరిస్థితి మరో రెండు మూడు రోజులకే పరిమితం కానుంది. ఎందుకంటే? నైరుతి రుతుపవనాలు అండమాన్, నికోబార్ దీవుల్లోకి ప్రవేశించాక (ఈనెల 13 తర్వాత) తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. అండమాన్ నికోబార్ దీవుల్లోకి రుతుపవనాల ఆగమనం జరిగాక సముద్రంపై నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలపైకి వచ్చే తేమ గాలులు (సీ బ్రీజ్) నిలిచిపోయి, రాజస్థాన్ నుంచి వేడిగాలులు వీస్తాయి. దీంతో పగటి ఉష్ణోగ్రతలు (45 డిగ్రీలకు పైగా) గణనీయంగా పెరుగుతాయని, వడగాడ్పుల తీవ్రత కూడా అధికమవుతుందని విశాఖపట్నానికి చెందిన ఐఎండీ రిటైర్డ్ అధికారి రాళ్లపల్లి మురళీకృష్ణ 'ద ఫెడరల్ ఆంధ్రప్రదేశ్' ప్రతినిధితో చెప్పారు. కోస్తాంధ్రకంటే రాయలసీమ, తెలంగాణలకు ఉష్ణ తీవ్రత అధికంగా ఉంటుందన్నారు. ఈ పరిస్థితి జూన్ రెండు మూడు తేదీల వరకు కొనసాగుతుందన్నారు. మధ్య మధ్యలో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని తెలిపారు. ముందస్తుగా నైరుతి రుతుపవనాల ప్రవేశం మంచి వర్షాలకు సంకేతమని ఆయన వివరించారు

# ఆవిర్భావ దినోత్సవాన ఉద్యోగులకు డిఏ విడుదల

**ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ సర్కార్ గుడ్ న్యూస్ - జూన్ 2 న సీఎం ప్రకటన చేసే అవకాశం - పెండింగ్‌లో ఉన్న ఒక డీఏ విడుదలపై సర్కార్ యోచన - ఇతర బకాయిలు, రిటైర్మెంట్ ప్రయోజనాల చెల్లింపునకు కూడా ప్రణాళిక - ఉద్యోగుల కోసం కొత్త ఆరోగ్య పథకం ప్రకటనపై చర్చ ఉన్నతాధికారుల కమిటీ నివేదిక సీఎంకు త్వరలో సమర్పణ**

హైదరాబాద్: తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో ఓ శుభవార్త అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులకు మేలు చేకూర్చే కొన్ని కీలక ప్రకటనలు చేయవచ్చని సమాచారం. ఈ ప్రకటనల్లో భాగంగా ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పెండింగ్ కరువు భత్యం (డీఏ)లలో ఒకదానిని విడుదల చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అంతేకాకుండా, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఇతర బకాయిలు, పదవీ విరమణ చేసిన వారికి అందాల్సిన ప్రయోజనాలను కూడా ప్రభుత్వం అదే రోజు చెల్లించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది.

వీటితో పాటు, ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేకంగా ఒక నూతన ఆరోగ్య పథకాన్ని కూడా ఆవిర్భావ దినోత్సవం నాడు ప్రకటించే అవకాశం ఉందని



ప్రచారం జరుగుతోంది.

ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ముగ్గురు ఉన్నతాధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ కమిటీ పలుమార్లు ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశమై వారి నుంచి వినతులు స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించింది. ఉద్యోగులు ప్రస్తావించిన కొన్ని ప్రధాన డిమాండ్లకు కమిటీ సానుకూలంగా స్పందించి, వాటిని ఆమోదించినట్లు ఉద్యోగ సంఘాల నేతలు పేర్కొంటున్నారు.

ఈ కమిటీ ఒకటి రెండు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమై, తమ సిఫార్సులతో కూడిన నివేదికను అందజేయనున్నట్లు సమాచారం.

ముఖ్యమంత్రి ఈ నివేదికను ఆమోదించిన అనంతరం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు ఈ అంశాలపై అధికారికంగా ప్రకటన విడుదల చేస్తారని ఉద్యోగ సంఘాల వర్గాలు చెబుతున్నాయి. జూన్ 2న వెలువడనున్న ఈ ప్రకటనల కోసం రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పర్చూరు- ఇంకొల్లు రోడ్డుకు మహర్దశ

**భారీగా నిధులు కేటాయించిన కూటమి ప్రభుత్వం - రూ 23.88 కోట్లు విడుదల చేసిన కూటమి సర్కార్**

**వైకాపా నేతల దుర్బుద్ధితో నాలుగేళ్లుగా ప్రజలకు నరకప్రాయం - వైకాపా పాలనలో చేతులెత్తేసిన గుత్తేదారుడు**

**ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక శ్రద్ధ... 28న రోడ్డు పనులకు శంకుస్థాపన ముహూర్తం ఖరారు**

పర్చూరు- ఇంకొల్లు పాత మద్రాస్ రోడ్డుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధతో ఎట్టకేలకు మోక్షం కలిగింది. గత వైసిపి పాలనలో రోడ్డు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఇప్పటివరకు ప్రజలు తీవ్ర నరకయాతన అనుభవించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈ సమస్యను ప్రభుత్వానికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేశారు. ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి మేరకు కూటమి సర్కారు రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కూటమి సర్కారు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్డు నిర్మాణానికి 23.88 కోట్లు మంజూరు చేసింది. ప్రభుత్వం పర్చూరు ఇంకొల్లు కిలోమీటర్ 0/375 నుంచి 19/680 వరకు రోడ్డు విస్తరణ , పటిష్టంగా బలోపేతం చేయాలని ఆదేశించింది. నిధులు విడుదల చేస్తూ యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చూపిన చొరవ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**వైకాపా నేత తీరు... అర్ధాంతరంగా ఆగిన పనులు...**

వైసిపి ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. అప్పటి వైకాపా నేత అక్రమ వ్యవహారంతోనే పనులు ఆగాయంటూ ఆ పార్టీకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి బహిరంగంగా గళం ఎత్తడమే సాక్షిభూతంగా నిలుస్తుంది. ఏకంగా ఆ ప్రజా ప్రతినిధి సొంత పార్టీ నేతపైనే పలువురు అధికారులకు పార్టీ నేతలకు ఫిర్యాదు చేయడం గమనార్హం. గత వైకాపా పాలన ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా రహదారులన్నీ అస్తవ్యస్తంగా మారాయి. రోడ్డు లేక జనజీవనం స్తంభించిన దాఖలాలు ఉన్నాయి. ఇదే పరిస్థితి పర్చూరు ఇంకొల్లు ప్రధాన రహదారి మద్రాస్ రోడ్డు నెలకొన్నది. వైకాపా నేతల దుర్బుద్ధితో రోడ్డు నిర్మాణం పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారి వైకాపా నేత తీరుతో వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఐదేళ్లపాటు కొనసాగింది. వైకాపా అస్తవ్యస్త పాలనకు దుస్థితి పట్టేలా ఈ రోడ్డే నిదర్శనంగా నిలవడం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత బహిర్గతమైనది. వైసీపీ నేతలు తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు విశ్వప్రయత్నాలు చేశారు.

**ఫలించిన ఎమ్మెల్యే ఏలూరి కృషి...**

పర్చూరు ఇంకొల్లు ఓల్డ్ మద్రాస్ రోడ్డు పెండింగ్ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రహదారి దుస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు వాహనదారుల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సాధించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు పరిస్థితిని ప్రభుత్వానికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి వివరించారు. రోడ్డు పనులు ప్రారంభించేలా పలుమార్లు మంత్రిని కలిసి సమస్య తీవ్రతను మంత్రి దృష్టికి వివరించారు. రోడ్డు స్థితిగతులపై ఫోటోలు వీడియోలను సైతం మంత్రికి అందజేశారు. స్పందించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రూ 23.88 కోట్లు విడుదల చేయించారు.దీంతో గత ఐదేళ్లు తీవ్ర నరకయాతన అనుభవించిన ప్రజల కష్టాలు తీరునున్నాయి.

**28న రోడ్డు పనులకు శంకుస్థాపన...**

ఇంకొల్లు పర్చూరు రహదారి నిర్మాణానికి ఈనెల 28న శంకుస్థాపన చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశించారు. సరైన రహదారి లేక ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ



పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఏలూరి అధికారులు ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నిర్మాణం శరవేగంగా చేపట్టాలని సూచించారు. తన విజ్ఞప్తి మేరకు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన ప్రభుత్వానికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పిన్నెల్లి సోదరులపై పల్నాడు జంట హత్యల కేసు



పల్నాడు: పల్నాడు జిల్లా గుండ్లపాడు జంట హత్యల ఘటనలో పిన్నెల్లి సోదరులపై కేసు నమోదైంది. 302 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎ-1గా జవిశెట్టి శ్రీను, ఎ-2గా తోట వెంకట్రావు, ఎ-3గా తోట గురవయ్య, ఎ-4గా నాగరాజు, ఎ-5గా తోట వెంకటేశ్వర్లు, ఎ-6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎ-7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిని చేర్చారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత ప్రశాంతంగా ఉన్న పల్నాడులో.. శనివారం సాయంత్రం తెదేపా నేతలను అదే పార్టీకి చెందిన మరికొంత మంది హత్య చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ హత్యల వెనుక మాచర్ల వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుల హస్తం ఉన్నట్లు స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు తాజాగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మొత్తం ఏడుగురిపై కేసు నమోదు చేయగా.. నలుగురు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది.

# ఆ నలుగురిలో నేను లేను

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీ లేఖ సమర్థనీయం : అల్లు అరవింద్**

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి**



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీ లేఖ సమర్థనీయమని సినీ నిర్మాణ అల్లు అరవింద్ అన్నారు. థియేటర్ల బంద్ పిలుపు వెనుక అల్లు అరవింద్ హస్తం ఉందని వినపడుతున్న నేపథ్యంలో ఆదివారం ఒక ప్రెస్ నోట్ ను విడుదల చేశారు. థియేటర్లు మూసివేయడంపై ఎగ్జిబిటర్లు తీసుకున్న ఏకపక్ష నిర్ణయానికి తాను వ్యతిరేకమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తనకు 15 థియేటర్లే ఉన్నాయని, మిగతావి వదిలేసుకున్నానని స్పష్టం చేశారు. తెలంగాణలో ఒక్క ట్రిపుల్ ఏ థియేటర్ మాత్రమే ఉందని, 'ఆ నలుగురిలో' నేను లేనుబీ వారితో నాకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని, జూన్ 1 నుంచి థియేటర్లు ఏకపక్షంగా ఎలా మూసేస్తారని అల్లు ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ సినిమా ముందు థియేటర్స్ బంద్ పిలుపు ఇవ్వడం దుస్సాహసమని చెప్పారు. పవన్ కళ్యాణ్ సినీపరిశ్రమకు సాయం చేస్తున్న వ్యక్తిగా పేర్కొన్నారు. థియేటర్స్కు సంబంధించి 3 సమావేశాలకు తాను వెళ్లలేదని చెప్పారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఇండస్ట్రీ నడవదని, సమస్యలుంటే నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ మధ్య మాట్లాడుకోవాలన్నారు.

# బిసి మేలుకొలుపు రథ యాత్ర

**బీసీల జెండా ఎగురవేస్తాం - ఓట్లు మావి - సీట్లు మీవా - బీసీ మేలుకొలుపు యాత్రలో ప్రశ్న బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్**

**తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ మేలు కోలుపు రథ యాత్ర ఈ రోజు కన్నాల, రాణపూర్, కమాన్ పూర్, సెంటినరీ కాలని, ముత్తారం, కొయ్యూరు లలో జరిగింది. జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా నినదించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని, జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు. పల్లె పల్లెలో బీసీల జెండా ఎగురవేసి బీసీల రాజ్యాన్ని సాధిస్తామని అన్నారు, ఓట్లు మావి సీట్లు మీవా ఇకపై చెల్లదని మంథని గడ్డపై బీసీల జెండా ఎగురవేఇస్తామని అన్నారు. ఈ యాత్రకు స్థానిక బీసీ నాయకులు ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర నాయకులు శంకర్‌లాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, నాయకులు బీసీ నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు స్వాగతం పలుకగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకు పోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు, ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జక్కని సంజయ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్,

# ఇంగ్లండ్ చేరుకున్న టీమిండియా-ఏ ఆటగాళ్లు

**కెప్టెన్ గా అభిమన్యు ఈశ్వరన్**

**మే 30 నుంచి ఇంగ్లండ్ లయన్స్ తో భారత 'ఎ' జట్టు మ్యాచ్ లు**

భారత క్రికెట్ భవిష్యత్తుకు దిక్సూచిగా నిలిచే కీలక పర్యటనకు రంగం సిద్ధమైంది. యువ కెరటాలతో నిండిన భారత



'ఎ' జట్టు, అభిమన్యు ఈశ్వరన్ సారథ్యంలో ఆదివారం ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టింది. ఈ ప్రతిష్ఠాత్మక పర్యటనలో, ఇంగ్లండ్ లయన్స్ జట్టుతో రెండు కీలకమైన నాలుగు రోజుల ఫస్ట్-క్లాస్ మ్యాచ్లతో పాటు, భారత సీనియర్ జట్టుతో ఒక అంతర్గత ప్రాక్టీస్ మ్యాచ్లోనూ భారత 'ఎ' జట్టు తలపడనుంది. జాతీయ జట్టులో స్థానం సంపాదించాలని ఉవ్విళ్లూరుతున్న ప్రతిభావంతులకు ఇది తమ సత్తా చాటేందుకు లభించిన అపురూప అవకాశం.

దేశవాళీ క్రికెట్లో పరుగుల వరద పారిస్తూ, బెంగాల్కు ప్రాతినిధ్యం వహిస్తున్న అభిమన్యు ఈశ్వరన్ (101 ఫస్ట్-క్లాస్ మ్యాచ్లో 48.87 సగటుతో 7,674 పరుగులు) ఈ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేసినప్పటి నుండి అద్భుత ఫామ్లో ఉన్న యశస్వి జైస్వాల్ జట్టు బ్యాటింగ్కు వెన్నెముకగా నిలవనున్నాడు. టెస్టుల్లో వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత ట్రిపుల్ సెంచరీ సాధించిన ఏకైక భారతీయుడిగా చరిత్ర సృష్టించిన కరుణ్ నాయర్, ఇటీవలి దేశవాళీ సీజన్లో (రంజీలో 863 పరుగులు, విజయ్ హజారేలో 779 పరుగులు) అమోఘమైన ప్రదర్శనతో తిరిగి జాతీయ జట్టులోకి వచ్చే అవకాశాలను సజీవంగా ఉంచుకున్నాడు. శుభ్మన్ గిల్, సాయి సుదర్శన్ రెండో మ్యాచ్ నుంచి జట్టుతో చేరనుండగా, సర్ఫరాజ్ ఖాన్, రుతురాజ్ గైక్వాడ్ వంటి ఆటగాళ్లు కూడా తమదైన ముద్ర వేయడానికి సిద్ధమవుతున్నారు.

వికెట్ కీపింగ్ బాధ్యతలను యువ సంచలనం ధ్రువ్ జురెల్, దూకుడైన ఆటగాడు ఇషాన్ కిషన్ పంచుకోనున్నారు. ఆల్రౌండర్ల విభాగంలో, ఆస్ట్రేలియా పర్యటనలో సెంచరీతో ఆకట్టుకున్న నితీశ్ కుమార్ రెడ్డి, రంజీ ట్రోఫీలో బ్యాట్తో (505 పరుగులు), బంతితో (35 వికెట్లు) రాణించిన శార్దూల్ ఠాకూర్ కీలక పాత్ర పోషించనున్నాడు.

పేస్ దళానికి ఆకాశ్ దీప్ నాయకత్వం వహించే అవకాశముండగా, ముఖేష్ కుమార్, అన్షుల్ కంబోజ్, ఖలీల్ అహ్మద్, హర్షిత్ రాణా వంటి యువ పేసర్లు ఇంగ్లండ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు. స్పిన్ విభాగంలో, విదర్భ రంజీ ట్రోఫీ విజయంలో కీలకపాత్ర పోషించి, 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన హర్ష్ దూబే (476 పరుగులు, రికార్డు స్థాయిలో 69 వికెట్లు) ప్రధాన ఆకర్షణ. మానవ్ సుతార్, తనుష్ కోటియన్ అతనికి అండగా నిలవనున్నారు.

షెడ్యూల్ ప్రకారం, మే 30న కాంటర్బరీలో, జూన్ 6న నార్తాంప్టన్లో ఇంగ్లండ్ లయన్స్తో భారత 'ఎ' జట్టు తలపడుతుంది. అనంతరం జూన్ 13న బికెన్హామ్లో భారత సీనియర్ జట్టుతో అంతర్గత మ్యాచ్తో ఈ పర్యటన ముగుస్తుంది. ఇంగ్లండ్ చేరుకున్న ఉత్సాహంలో, పేసర్ తుషార్ దేశ్పాండే సహచరులతో దిగిన ఫోటోను 'వర్క్ క్రూ' క్యాప్షన్తో పంచుకోవడం, జట్టులోని సానుకూల దృక్పథాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ పర్యటన, భారత క్రికెట్ భవిష్యత్ తారలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తుందని క్రీడా విశ్లేషకులు దృఢంగా విశ్వసిస్తున్నారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
26 మే 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# థియేటర్లు దద్దరిల్లేలా ఓజీ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం చేస్తున్న భారీ సినిమాల్లో ఓజీ టాక్ మొదటి స్థానంలో ఉంది. స్టార్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మాస్ గ్యాంగ్‌స్టర్ డ్రామా పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఊహించని స్థాయిలో అంచనాలు ఉన్నాయి. ఎందుకంటే ఈ సినిమా కోసం పవన్ కళ్యాణ్ మాఫియా తరహా గెటప్‌లో, స్టైలిష్ యాక్షన్ అవతారంలో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, మ్యూజిక్ క్లిప్, లుక్స్ అన్నీ ఈ హైప్‌కు నిదర్శనంగా నిలిచాయి. ఇటీవల బజ్ ప్రకారం ఈ సినిమాలో ఒక సీన్.. ప్రేక్షకులకు గూస్ బంప్స్ తెప్పించేలా ఉంటుందని అంటున్నారు. అది ఏంటంటే.. రెండు గ్యాంగ్‌స్టర్ గ్రూపుల మధ్య జరగబోయే ఒక డెడ్‌లీ ఫేస్ ఆఫ్. ఈ సీన్ మధ్యలో ఓజీ ఎంట్రీ ఇవ్వడం, పవన్ స్క్రీన్ ప్రెజెన్స్, ఫైటింగ్ స్టైల్, డైలాగ్ డెలివరీ.. అన్నీ కలిపి మాస్ మేనియాను తలపిస్తాయట. ఆ సీన్ గురించి 100% ఊహించుకుంటే.. పవన్ కళ్యాణ్ స్క్రీన్‌లో కనిపించేది దాన్ని మించి 200% అనిపించేదిగా ఉంటుంది అని ఇంటర్నల్ యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఒక్క సీన్ గురించి నెట్టింట్లో ఫ్యాన్స్ ఇప్పటికే థియరీలు వేసుకుంటున్నారు. ఈ సీన్ పిక్చరైజేషన్‌లో డార్క్ టోన్, స్లో మోషన్ యాక్షన్, తుఫాన్ లాంటి బిజిఎమ్, ఓజీ వాక్.. అన్నీ కలిపి తలదన్నేలా ఉంటాయని టాక్. ఇదే సీన్ సినిమాకు టర్నింగ్ పాయింట్ అవుతుందట. ఎక్కడికక్కడ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఈ సీన్ రిలీజ్ తర్వాత థియేటర్ల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకుంటూ ట్వీట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇక ఓజీ సినిమాపై ఈ మధ్య మరికొన్ని ఆసక్తికర అప్‌డేట్స్ వచ్చాయి. షూటింగ్ తుది దశలో ఉంది. థమన్ అందించిన బీజీఎమ్ ఇప్పటికే టీజర్‌కు పెద్ద ప్లస్ అయింది. ఈ సినిమాను దాదాపు అన్ని ప్రధాన భారతీయ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. ఎమోషన్, స్టైల్, మాస్, కల్ట్ అనేది ఓజీ సినిమా టోన్‌గా కనిపిస్తోంది. మొత్తానికి ఈ రెండు గ్యాంగ్ గ్రూపుల మధ్య ఓజీ ఎంట్రీ సీన్ గురించి ఇప్పుడు నుంచే చర్చ మొదలైంది.

# స్పీడ్ పెంచాల్సిందే

మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ ప్రస్తుతం సంబరాల యేటిగట్టు సినిమా చేస్తున్నాడు. యాక్సిడెంట్ తర్వాత కెరీర్‌లో కాస్త వెనకపడిన తేజ్ విరూపాక్షతో హిట్ అందుకున్నా బ్రో సినిమాతో జస్ట్ యావరేజ్ అనిపించుకున్నాడు. ఐతే నూతన దర్శకుడు రోహిత్‌తో తేజ్ కలిసి చేస్తున్న సంబరాల యేటిగట్టు సినిమా పీరియాడికల్ మూవీగా రాబోతుంది. ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లానింగ్ నెక్స్ట్ లెవెల్ లో ఉందని తెలుస్తుంది. సాయి తేజ్ కెరీర్‌లోనే భారీ యాక్షన్ సినిమాగా ఇది వస్తుందని అర్ధమవుతుంది. సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ రోజే రిలీజైన వీడియో క్రేజీగా అనిపించింది. ఐతే సంబరాల యేటిగట్టు



సినిమా షూటింగ్ జరుపుకుంటున్నా ఈ సినిమా గురించి ఎలాంటి అప్డేట్ బయటకు రావట్లేదు. ఆ టైటిల్ టీజర్ దగ్గర నుంచి చిత్ర యూనిట్ మళ్లీ కనిపించలేదు. తేజ్ కూడా ఈమధ్య బయట ఎక్కడ కనిపించినట్టు లేదు. సినిమా పూర్తి చేసే వరకు ఎవరికీ కనిపించకూడదు అనుకున్నాడో ఏమో కానీ తేజ్ మాత్రం సంబరాల యేటిగట్టు సినిమాతో మరోసారి తనలోని ఎనర్జీని చూపించాలని ఫిక్స్ అయ్యాడు. తేజ్ సంబరాల యేటిగట్టు సినిమాను ప్రైమ్ షో ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో తేజ్ సరసన ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తుంది. కేవలం హీరోయిన్ గానే కాదు ఐశ్వర్య సినిమాలో ఉంది అంటే యాక్షన్ సపోర్ట్ కూడా ఉంటుందని అర్ధమవుతుంది. ఐతే సినిమాను త్వరగా పూర్తి చేసి దసరా రేసులో రిలీజ్ చేయాలని చూస్తున్నారు. కానీ సినిమా ఎంతవరకు పూర్తైంది అన్నది కూడా తెలియట్లేదు. తేజ్ మాత్రం ఈ సినిమా మీద పూర్తి ఫోకస్ చేసినట్టు తెలుస్తుంది. సంబరాల యేటిగట్టు సినిమాతో సాయి తేజ్ భారీ టార్గెట్ పెట్టుకున్నాడని తెలుస్తుంది. ఐతే ఈ సినిమా త్వరగా పూర్తి చేసి నెక్స్ట్ సినిమాకు షిఫ్ట్ అవ్వాలని మెగా ఫ్యాన్స్ కోరుతున్నారు. ఐతే తేజ్ ఈ సినిమా పూర్తి చేసే వరకు తర్వాత సినిమా ఏంటన్నది కూడా క్లారిటీ తెచ్చుకోలేదు. అసలు నెక్స్ట్ సినిమాకు కథలు వింటున్నాడా లేదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. సంబరాల యేటిగట్టు సక్సెస్ కొడితే మాత్రం సాయి ధరం తేజ్ తిరిగి మాస్ ఫాంలోకి వచ్చే ఛాన్స్ ఉంది.

# 3BHK నుంచి బ్యూటీఫుల్ ఫ్యామిలీ మెలోడీ



సిద్ధార్థ్ హీరోగా శ్రీ గణేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫ్యామిలీ ఎంటర్ టైనర్ '3BHK'. బ్లాక్ బస్టర్ హిట్ 'మావీరన్' నిర్మాత అరుణ్ విశ్వ శాంతి టాకీస్‌పై తెలుగు - తమిళ్‌లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరత్‌కు మార్, దేవయాని, యోగి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్ కి చాలా మంచి రెస్పాన్స్ వ వచ్చింది. తాజాగా మేకర్స్ కలలన్నీ సాంగ్‌ని రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. అమృత్ రామ్‌నాథ్ ఈ పాటని బ్యూటీఫుల్ ఫ్యామిలీ మెలోడీగా కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన రిలీజ్ అందరికీ కనెక్ట్ అయ్యేలా వుంది. హేమచంద్ర వేదాల, గోపికా పూర్ణిమ, సాహితీ చాగంటి, పివిఎన్ఎస్ రోహిత్ ప్లజెంట్ వోకల్స్‌తో ఆకట్టుకున్నారు. సిద్ధార్థ్, శరత్‌కుమార్, దేవయాని క్యారెక్టర్స్, ఫ్యా మిలీ ఎమోషన్స్ సాంగ్‌లో ప్రత్యేకంగా నిలిచాయి. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో ఈసినిమా రూపొందుతోంది. ఈ చిత్రానికి అమృత్ రామ్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. దినేష్ కృష్ణన్ బి & జితిన్ స్టానిస్లాస్ డీవోపీగా పని చేస్తున్నారు. గణేష్ శివ ఎడిటర్. రాకేందు మౌళి డైలాగ్ రైటర్. ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ జూలై 4న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

# 'ట్రాన్స్ ఆఫ్ కుబేర' రిలీజ్

ధనుష్-నాగార్జున హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్-ప్యాక్డ్ డ్రామా 'కుబేర' సెకండ్ గ్లింప్స్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'ట్రాన్స్ ఆఫ్ కుబేర' పేరుతో ఉన్న ఈ వీడియో, ప్రేక్షకులను కుబేర డార్క్ అండ్ హిప్నోటిక్ వరల్డ్ లోకి తీసుకెలుతోంది. సినిమాలోని కీలక పాత్రలను, వారు క్రియేట్ చేయబోయే తుఫానును అద్భుతంగా ప్రజెంట్ చేసింది. ముగ్గురు నేషనల్ అవార్డ్ విన్నర్స్ ధనుష్, విజనరీ డైరెక్టర్ శేఖర్ కమ్ముల, రాక్ స్టార్ శ్రీ ప్రసాద్ కలిసి గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతున్నారు. ఈ సినిమా లార్జర్ దెన్ లైఫ్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుందని 'ట్రాన్స్ ఆఫ్ కుబేర' ప్రామిస్ చేస్తోంది. ఈ ఎక్సయిటింగ్ టీజర్‌లో డీఎస్‌పీ మ్యూజిక్ హైలైట్‌గా నిలిచింది. "నాది నాది నాది నాదే ఈ లోకమంతా" అనే హిప్నాటిక్ కోరస్ అదిరిపోయింది. నంద కిషోర్ రచించిన ఈ పాటను ధనుష్, హేమచంద్ర వేదాల కలిసి తన డైనమిక్ వోకల్స్ తో అదరగొట్టారు. ఎస్.పి. అభిషేక్, శెణ్బగరాజ్, సాయి శరణ్, శ్రీధర్ రమేష్, భరత్ కె రాజేశ్ తమ ఎనర్జిటిక్ వోకల్స్ తో హార్మోనీలను యాడ్ చేశారు. ఈ పాట కుబేర వరల్డ్ ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది.



# 'షష్టి పూర్తి' లాంటి సందేశాత్మక చిత్రాలు సక్సెస్ అవ్వాలి

నటకిరీటి డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన కాంబినేషన్‌లో రూపేశ్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి (MAA AAIE) ప్రొడక్షన్స్ పతాకం పై రూపేష్ నిర్మించిన చిత్రం 'షష్టిపూర్తి'. ఈ సినిమా మే 30న విడుదల కానుంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా రిలీజ్ చేసిన పాటలు, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో బజ్‌ను క్రియేట్ చేశాయి. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ ఈస్ట్ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్, పెనమలూరు ఎమ్మెల్యే బోడె



ప్రసాద్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. 'మనం ఎవరో తెలియకుండానే ప్రేమించేది తల్లి.. తనకు తెలియని ప్రపంచాన్ని కూడా భుజాలపై ఎక్కించుకుని మరీ మనకు చూపించేది తండ్రి'.. అంటూ ట్రైలర్ ప్రారంభంలో హీరో చెప్పే డైలాగ్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఆ తరువాత 'సరిగ్గా లేనివాటిని సవరించడం నా కర్తవ్యం.. న్యాయాన్ని కాపాడటం నా వృత్తి' అంటూ హీరో క్యారెక్టరైజేషన్‌ను చెప్పే డైలాగ్.. 'మనసుని కాకుండా మనిషి అలవాట్లను ప్రేమించే నువ్వు మార్పు గురించి మాట్లాడకు' అని రాజేంద్ర ప్రసాద్ చెప్పే ఎమోషనల్ డైలాగ్‌తో కథలోని ఎమోషన్ అర్థం అవుతుంది.. 'అన్నీ అనుకున్నట్టు జరిగే అది జీవితం ఎందుకు అవుతుంది?'.. 'అసలు ఇలాంటి పరిస్థితి నాకే కాదు ఎవ్వరికీ రాకూడదు' అంటూ ట్రైలర్ చివర్లో చూపించిన సీన్లతో కథలోని సంఘర్షణ అందరికీ తెలుస్తుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో శాసనసభ సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూలి .. "షష్టి పూర్తి' లాంటి చక్కటి కార్యక్రమంలో పాలు పంచుకోవడం ఆనందంగా ఉంది. మా అన్నయ్య రాజేంద్ర ప్రసాద్ గారు నాకు ఎప్పుడూ అండగా నిల్చున్నారు. ఆయన సినిమా చూస్తే చాలు మా కష్టాలన్నీ, ఒత్తిళ్లు పోతాయి. ఈ మాటలు నేను కాదు సాక్ష్యాత్తు పీవీ నరసింహా రావు అన్న మాటలే. కుటుంబ విలువల్ని కాపాడాలని 'ఆ నలుగురు' సినిమాతో సందేశాన్ని ఇచ్చారు. పిల్లలే తల్లిదండ్రులకు మళ్లీ పెళ్లి అంటూ 'షష్టి పూర్తి' చేస్తే కలిగే ఆనందం గురించి మాటల్లో చెప్పలేం. మళ్లీ కుటుంబ విలువల్ని చాటి చెప్పేందుకు ఈ చిత్రం వస్తుంది. ఇలాంటి చిత్రాలు సమాజం కోసం సక్సెస్ అవ్వాలి. అర్చనని చూస్తే నాకు పాత సినిమాలన్నీ గుర్తుకు వచ్చాయి. దర్శక, నిర్మాతలకు మంచి విజయం దక్కాలి' అని అన్నారు.

# 'సర్దార్ 2' నుంచి పవర్ ఫుల్ పోస్టర్

హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రస్తుతం సర్దార్ 2 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ గ్రాండ్‌గా నిర్మిస్తోంది. ఈ చిత్రంలో మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ ఫిమేల్ లీడ్స్‌గా నటిస్తుండగా ఎస్. జె. సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. హీరో కార్తి బర్డ్ డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. కార్తి మ్యాసీవ్ మిషన్ గన్ పట్టుకొని రగ్గడ్ లుక్‌లో కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. సినిమాలో కార్తి క్యారెక్టర్ ఎంత పవర్ ఫుల్‌గా ఉండబోతోందో ఈ పోస్టర్ తెలియజేస్తోంది. ప్రస్తుతం



ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్ లోతెరకెక్కతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. ఏపి పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ.వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు..

# వీరమల్లు వైబ్‌లో నిధి

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇప్పటివరకు చేసిన సినిమాల కంటే భిన్నంగా తెరకెక్కిన సినిమా 'హరిహర వీరమల్లు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ సినిమా మొదటి భాగం పార్ట్ 1 - స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. పాన్ ఇండియా రేంజ్‌కు తగ్గట్లే ఈ సినిమా రిలీజ్ కానుంది. పవన్ పొలిటికల్‌గా నేషనల్ వైడ్ గుర్తింపు అందుకున్న అనంతరం ఈ సినిమాపై మరింత క్రేజ్ పెరిగింది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ప్రారంభమైన వీరమల్లు, జ్యోతి కృష్ణ పూర్తి చేశాడు. ఈ భారీ బడ్జెట్ చారిత్రక యాక్షన్ అడ్వెంచర్‌లో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించగా.. ఎ. ఎమ్ రత్నం నిర్మాణంలో రూపొందింది. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా, నర్గిస్ ఫాక్రీ, నోరా ఫతేహి, సత్యరాజ్, పూజిత పొన్నాడ వంటి నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా ఇప్పటికే భారీ అంచనాలను రేకెత్తిస్తోంది. ఇటీవల ఎక్స్‌లో అభిమానులతో ముచ్చటించిన హీరోయిన్ నిధి అగర్వాల్ సినిమా ప్రమోషన్స్, కొత్త సాంగ్ గురించి ఆసక్తికర వివరాలు వెల్లడించింది. ఎంఎమ్ కీరవాణి సంగీతం అందించిన 'తారా తారా' అనే లిరికల్ ట్రాక్ మే 28 విడుదల కానుందని తెలిపింది. "ఈ సాంగ్ అభిమానులు ఎదురుచూస్తున్న ఎనర్జీ, డాన్స్ వైబ్‌ను తీసుకొస్తుంది" అని నిధి చెప్పింది. ఈ సాంగ్‌లో ఆమె గ్లామరస్ లుక్, డాన్స్ మూమెంట్స్ అభిమానులను అలరించనున్నాయని అంటున్నారు. ప్రమోషన్స్ గురించి మాట్లాడుతూ, మే 27 నుంచి పూర్తి స్థాయిలో ప్రమోషనల్ యాక్టివిటీస్ మొదలవుతాయని నిధి తెలిపింది. ఈ వార్త అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని నింపింది. అమెరికాలో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ $60కె మార్క్‌ను దాటాయి, ఇది సినిమాపై ఉన్న బజ్‌ను సూచిస్తోంది. ఈ సినిమా ట్రైలర్‌ను నార్త్ ఇండియాలో గ్రాండ్‌గా లాంచ్ చేయాలని టీమ్ ప్లాన్ చేస్తోంది, వేదిక ఎంపిక ఇంకా ఖరారు కానుంది. ఇప్పటికే 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', 'అసుర హననం' సాంగ్స్‌తో అభిమానులను ఆకర్షించిన 'హరిహర వీరమల్లు', 'తారా తారా' సాంగ్‌తో మరింత హైప్ సృష్టించనుంది.



# 'థగ్ లైఫ్' విషయంలో చాలా నమ్మకంగా ఉన్నాం

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హై-యాక్షన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా 'థగ్ లైఫ్'. ఈ భారీ చిత్రం జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్ గా సెన్సేషన క్రియేట్ చేసింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. ఈ సందర్భంగా చెన్నైలో భారీ ఆడియో లాంచ్ ఈవెంట్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో... లోక నాయకుడు కమల్ హాసన్ మాట్లాడుతూ "ఈ జర్నీలో నాతో కలిసి ఎందరో ఉన్నారు. ఇప్పటికీ వారు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. గుండెల్లో ఎంతో కన్నీరుంది. సంతోషంతో వచ్చే కన్నీరుంది.. బాధతో నిండిన కన్నీరు కూడా ఉంది. ఎంతో మంది, ఎన్నో తరాలుగా నన్ను ఆదరిస్తున్నారు. వారికి ధన్యవాదాలు తప్ప మరేం చెప్పలేను. నేను సినిమాకు పెద్ద అభిమానిని. థగ్ లైఫ్ సినిమా గురించి మాట్లాడాలంటే ముందుగా ఎ.ఆర్.రెహమాన్ గురించి. ఇళయరాజా తర్వాత తన సంగీతంలో నన్ను ముంచెత్తింది రెహమానే. వారిద్దరూ మన దక్షిణాది గర్వపడే గొప్ప కళాకా రులు వారు. వారి వయసు మనం లెక్కపెట్టలేం. నన్ను, మణిరత్నంగారిని కలిపింది సినిమానే. ప్రేక్షకులు మమ్మల్ని చూసి వేసే విజిల్స్ మాకోసమే కాదు..సినిమా కోసం కూడా అని నాకు తెలుసు. నేను ఇక్కడున్నందుకు సంతోషపడు తున్నాను. సినిమాటోగ్రాఫర్ రవి కె.చంద్ర న్ గొప్ప టెక్నీషియన్. హాలీవుడ్ రేంజ్‌కు వెళ్లాల్సిన టెక్నీషియన్. ఆయనతో పని చేయటాన్ని గర్వకా రణంగా భావిస్తాం.



# దీపికను ఆడిపోసుకుంటున్నారా?



దీపిక పదుకొనే అకస్మాత్తుగా ప్రభాస్- సందీప్ వంగా స్పిరిట్ నుంచి తప్పుకోవడం చాలా విమర్శలకు తావిచ్చింది. సోషల్ మీడియాలో ఈ భామ చాలా పెద్ద నేరం చేసిందని ప్రచారం సాగుతోంది. దేశంలో ఎదురేలేని పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ నే కాదని అంటుందా? భారతదేశంలో మోస్ట్ సక్సెస్ ఫుల్ పాన్ ఇండియన్ డైరెక్టర్ సందీప్ వంగాకే అడ్డు చెబుతుందా? .. ప్రస్తుతం ఫిలింకారిడార్ లో కొనసాగుతున్న చర్చ ఇది. రోజుకు 6 గంటల పని, సెట్లో కొన్ని సౌకర్యాలు, తన స్టార్ డమ్ రేంజుకి తగ్గట్టు పారితోషికాన్ని దీపిక కోరిందని, తన నవజాత శిషువుతో సమయం గడపాలి గనుక, దర్శకుడు సందీప్ వంగా కండీషన్లకు కుదరదని దీపిక సూటిగా చెప్పేసి ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంది. అయితే ఇంత పెద్ద ప్రాజెక్టును వదులుకున్నందుకు చాలామంది దీపికను తప్పు పడుతున్నారు. సందీప్ వంగా మోస్ట్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ గా తనను తాను నిరూపించుకున్న పాపులర్ డైరెక్టర్. అతడిని కాదనడం సరికాదని కూడా అభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఎవరి కారణాలు వారికి ఉంటాయని కూడా మరో కోణంలో ఈ ఇన్సిడెంట్ ని కొందరు విశ్లేషిస్తున్నారు. కొన్ని నెలల క్రితమే జన్మించిన తన బిడ్డ కోసం సమయం కేటాయించడం ఏ కన్నతల్లికి అయినా చాలా తప్పనిసరి అవసరం. దానికి ఉన్న ప్రాధాన్యత ఇక దేనికీ ఉండదు. అలాగే ఇలాంటి కీలక సమయంలో తన టైమ్ ని ఇస్తోంది కాబట్టి దానికి తగ్గట్టు భారీగా పారితోషికాన్ని దీపిక డిమాండ్ చేసిందని ఒక సెక్షన్ విశ్లేషిస్తోంది. భారీ ప్రాజెక్ట్ కాబట్టి తన కాల్షీట్లు చాలా కేటాయించాల్సి రావడం కూడా తనకు పెద్ద సమస్యాత్మకం. అంతేకాదు దీపిక పదుకొనే ఇంతకుముందు కూడా ఓసారి ఇలానే ఓ ప్రాజెక్టు నుంచి వైదొలిగింది. ఆరు రోజుల చిత్రీకరణ తర్వాత తనకు ఒక అంతర్జాతీయ సినిమాలో ఆఫర్ రావడంతో ఆ ప్రాజెక్టు నుంచి నిర్ద్వంద్వంగా తప్పుకుంది. దానికి కూడా చాలా విమర్శలు వచ్చాయి. ఈ రెండు సందర్భాలు ప్రత్యేకమైనవి. రెండు ప్రత్యేకమైన కారణాలు దీపికను కఠినంగా మార్చాయనేది స్పష్టంగా అర్థమవుతోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044